VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

చందా వివరాలు

	మామూలుద్వారా	రిజిస్టర్‌ద్వారా
నెలకు	రు. 4-70	5-00
3 నెలలకు	14-00	15-00
6 నెలలకు	28-20	30-00
సంవత్సరమునకు	56-40	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు

సంపుటి 21 సంచిక 326 | విజయవాడ 23-2-72 బుధవారం | 6 పేజీలు 15 పై.

శ్రీనగర్‌లో భూకంపం

శ్రీనగర్, ఫిబ్రవరి 22

శ్రీనగర్‌లోను, దాని పరిసర ప్రాంతాలలోను యీ రోజు స్వల్పంగా భూమి కంపించింది.

కొత్తగూడెంలో 10 వేల మంది ఊరేగింపు

శ్రీ కొమరయ్య విజయాన్ని కాంక్షిస్తూ; 15 వేల మందితో బహిరంగసభ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 22

పాల్వంచలో పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి, కార్మిక నాయకుడు శ్రీ కొమరయ్య గెలుపును కాంక్షిస్తూ ఈనెల 20 న కొత్తగూడెం నగరవీధులలో 10 వేల మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. అనంతరం 15 వేల మంది హాజరైన బహిరంగసభలో శ్రీయుతులు ఎస్. కె. కృష్ణన్, గిరిప్రసాద్, కొమరయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ కాంగ్రెస్‌ను ఓడించాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఊరేగింపులో బొగ్గుగని కార్మికులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కొత్తగూడెం పట్టణంలో ప్రధాన వీధులన్నిటినీ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల చిహ్నమైన కంకి కొడవలి తోరణాలతో అందంగా అలంకరించారు. "కమ్యూనిస్టుపార్టీకే మీ ఓటు, కష్టజీవులు గుర్తు కంకి కొడవలికి మీ ఓటు" "మన నాయకుడు కొమరయ్యకి ఓటు అంటూ ప్రదర్శకుల నినాదాలతో నగరం మార్మోగిపోయింది. ఆరుగు పక్కా కాలు ద్వారపర్లలో ఊరేగింపు సాగుతుండగా వేలాదిమంది ప్రజలు కొద్ది కిమ్రపక్కలా బిల్డి అత్యంత ఆసక్తితో ప్రదర్శనను తిలకించారు. నగరంలో ఆ రోజున ఉత్సవ వాతావరణం వెల్లివిరిసింది. ఊరేగింపు పట్టణపొడుగునా సాగుతుండగా పోలీసులు పొడుగుచేశారు. అక్కడ బహిరంగసభ జరిగింది. పాల్వంచలో పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి, కార్మిక నాయకుడు శ్రీ కొమరయ్య అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ వైఖరులు

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. కె. కృష్ణన్ ప్రసంగిస్తూ దేశంలో వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెస్ వైఖరులలోని శైథిల్యాలను విశదీకరించారు. కేరళలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించిన కనీస కార్యక్రమాన్ని భూసంస్కరణలను అంగీకరించింది. 10 ఎకరాల మేరకు భూగరిష్ఠ పరిమితి విధించడానికి అంగీకరించింది. అదేవుడు, బ్రిటిషు కంపెనీల యాజమాన్యాన్ని వున్ను టీతోటల జాతీయానికి అంగీకరించింది. పేద ప్రజలకు ఐదు భూమిని పంచడానికి అంగీకరించింది. కాని ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ మాత్రం రాష్ట్రంలో ఏ మైత్రీ

(మిగతా 2వ పేజీలో)

జర్మనీ విమానం దారి మళ్ళింపు

ఢిల్లీ నుండి బయలుదేరిన 45 నిమిషాల్లో

ఫ్రాంక్‌ఫర్ట్ (పశ్చిమజర్మనీ), ఫిబ్రవరి 22

ఇలవం తంగా దారి మళ్ళింపబడిన పశ్చిమ జర్మనీ విమానం యీరోజు సురక్షితంగా ఎడెన్‌లో దిగింది.

ఈ విమానంలో వున్న 188 మంది ప్రయాణీకులలో చనిపోయిన అమెరికా సెనెటర్ రాబర్టు కెనెడి కుమారుడు వున్నాడు. భారతదేశంమీదుగా విమానం ప్రయాణం చేస్తుండగా విమానాన్ని దారి మళ్ళించటం జరిగింది.

ఉదయం 9 గంటలకు విమానం ఎడెన్‌లో దిగిందని లూఫాన్‌సా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి చెప్పాడు. ప్రయాణీకులందరు సురక్షితంగా వున్నారని ప్రతినిధి చెప్పాడు.

ఢిల్లీనుండి తెల్లవారుఝామున ఒంటి గంటకు బయలుదేరింది. బయలుదేరిన 45 నిమిషాల్లో విమానాన్ని స్వాధీనం చేసుకోవటం జరిగింది.

విమానాన్ని మళ్ళించిన వ్యక్తులెవరు అనేది ఇంకా తెలియవలసి వుంది. ఈ విమానం ఫ్రాంక్‌ఫర్ట్ నుండి లోస్కో వెళుతుండగా దారి మళ్ళించటం జరిగింది

రాబర్టు కెనెడి హంతకుడు జోసెఫ్ కెనెడి ఢిల్లీలో విమానంలో ఎక్కాడు. జోసెఫ్ కెనెడి ఇటీవల తనచిన్నాన్న ఎడ్వర్డ్ కెనెడితో కలిసి బంగ్లాదేశ్‌లో పర్యటించాడు.

విమానం ఢిల్లీనుండి బయలుదేరిన 45 నిమిషాల్లో ముగ్గురు వ్యక్తులు వచ్చి దారి మళ్ళించవలసిందిగా పైలట్‌నుకోరారు అంటూ విమానంకప్తానీ మీదుగా పోవలు వుండగా ముగ్గురు వ్యక్తుల బృందంమీద తొంబాయి మీదుగా పర్షియా జలసంధి ప్రాంతం వైపుగా విమానం వెళ్ళిపోయింది.

మహిళలు శిశువులు విడుదల

విమానంలోని మహిళలను శిశువులను ఎడెన్‌లో విడిచి వచ్చినట్టు లూఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి చెప్పాడు.

చౌ ఎన్‌లైతో నిక్సన్ చర్చలు

వికింగ్, ఫిబ్రవరి 22

అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ యీరోజు చైనాప్రధానమంత్రి చౌ-ఎన్-లైతో రెండవదఫా చర్చలు నాలుగు గంటలపాటు జరిపారు.

రెండుదేశాల పరిస్థితులపైనా వీరు తర్పించారని వినబడుతున్నది.

ఆర్నాల్ స్మిత్ ఢాకా రాక

ఢాకా, ఫిబ్రవరి 22

బ్రిటిష్ కామన్‌వెల్త్ కార్యదర్శి ఆర్నాల్ స్మిత్ యీ రోజు ఉదయం యిక్కడకు వచ్చారు.

బంగ్లాదేశ్‌లో ఆయన మూడు రోజుల పాటు పర్యటిస్తారు. బంగ్లా అధ్యక్షుడు ప్రధాన మంత్రులతో ఆయన చర్చలు జరుపుతారు.

తిమ్మారెడ్డి తొలగింపు

కాంగ్రెస్ నుండి

హైదరాబాదు, ఫిబ్రవరి 22

రాష్ట్ర మాజీమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డిని కాంగ్రెస్ సంస్థనుండి ఆరేళ్ళ కాలంపాటు తొలగించారు. వారి వ్యతిరేక కార్యకలాపాలతో పాల్గొన్నందుకు ఆయన్ని తొలగించినట్లు గుంటూరుజిల్లా రేపల్లెలో జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ ఇన్నాయిర్ ప్రకటించారు.

ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల ఉపసంహరణ

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా ఫిబ్రవరి 21

ఎన్నికలబరిలోనున్నల్లో ధాన్బాద్, మిర్జాపూర్ నియోజక వర్గాలనుండి కాంగ్రెసుపార్టీ తన అభ్యర్థులను ఉపసంహరించుకుంది.

ధాన్బాద్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న రాష్ట్ర రాష్ట్రసభ మాజీ స్పీకర్ శ్రీ అప్పూలాల్ మజుందార్‌ను మిర్జాపూర్‌లో ఏ యన్ ఏ. అభ్యర్థి శ్రీ సుధీర్ దాస్‌ను కాంగ్రెస్‌పార్టీ బలపరిచిస్తుంది

పేదరికానికి కారణమైన కాంగ్రెస్‌ను ఓడించండి

హైద్రాబాద్‌సభలో భారతకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎస్. కె. కృష్ణన్ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

దేశంలో పేదరికానికి బాధ్యులైన కాంగ్రెసుపార్టీ అభ్యర్థులను ప్రజలు ఓడించాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. కె. కృష్ణన్ నిన్న యిక్కడ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని విద్యానగర్ క్రాస్ రోడ్‌వద్ద ఒక సభలోనూ, ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సంజీవరెడ్డి నగర్‌వద్ద మరొకసభలోనూ ఆయన ప్రసంగించారు.

ఈ రెండు సభలలోనూ నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె యార్ మహేంద్ర ప్రసంగించారు

పేదరికాన్ని నిర్మూలించడానికి ఏకైక మార్గమేమిటంటే కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడమని శ్రీ కృష్ణన్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రముఖ్యం అమలపరిస్తున్న భూస్వామ్య విధానాన్ని అయన విశదంగా విమర్శించారు.

శ్రీ కృష్ణన్ తన ప్రసంగంలో యింకా యిలా తెలిపారు:

'మన్యపట్టణాలలో తనపర్యటనలో వాల్ పోస్టర్లు చూశాను. 'నాకు వేసే ఓటు ఇందిరా గాంధీకి ఓటు' అన్న వాల్ పోస్టర్లు కనిపించాయి. యిది ఎంత హాస్యాస్పదమైనదో! ఈ ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధీ పోటీ చేయడం లేదు. ఈ ఎన్నికలు లోక్‌సభకు జరగవలసినవి. లోక్‌సభ ఎన్నికలలో ఆమెను వ్యతిరేకించిన భూస్వాములు, వ్యాపార వర్గాలు యిప్పుడు ఆమె

(మిగతా 2వ పేజీలో)

ఖమ్మం నియోజక వర్గంలో సైకిల్ ప్రదర్శన

ఖమ్మం, ఫిబ్రవరి 22

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారం నందర్యంగా ఈ రోజు ఖమ్మం నియోజక వర్గంలో తమిళెళ్ళ, అమ్మపాలెం గ్రామాలలో 40 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 10 గ్రామాలలో 31 సైళ్ళ ప్రాంతం సైకిల్ ప్రదర్శన జరిపారు.

ఈ నెల 26 వ తేదీన ఖమ్మంలో జరగనున్న బహిరంగసభ గురించి ప్రచారం చేశారు.

తమిళెళ్ళ, కొనిదర్, అమ్మపాలెం, లాలాపురం, సిద్దినగర్, పెంగాయపాలెం, బప్పుసూర్తి, లక్ష్మీపురం, అంజనాపురం, అల్లూరిగూడెం, రామచంద్రాపురం గ్రామాలలో సైకిల్ ప్రదర్శన జరిగింది.

ఖమ్మం నియోజకవర్గంలో ప్రతిరోజూ నిష్పక్షపాతంగా ప్రచారం జరగుతుంది.

చంద్రునిపై లూనా-20

మాతృనౌకనుండి విడివడిన మరో చంద్రశకటం

లూనా ఖోడ్-2 పని ప్రారంభం

బోధం, (పశ్చిమజర్మనీ) ఫిబ్రవరి 21

సోవియట్ యూనియన్ ప్రయోగించిన లూనా - 20 అంతరిక్ష నౌక రాత్రి 12.49 గంటలకు చంద్రునిపై దిగిందని అక్కడనుండి భూమికి చిత్రాలు పంపటం ప్రారంభించిందని బోధం పరిశోధన కేంద్రం నేడు ప్రకటించింది.

లూనా.20 ఉపగ్రహాన్ని గత సోమవారం ప్రయోగించారు.

చంద్రునిపై దిగిన వెంటనే అంతరిక్ష నౌక ఒక చంద్ర నౌకను విడుదల చేసినదని, అది అప్పుడే పని చేయటం ప్రారంభించిందని యిక్కడకు అందిన సమాచారం తెలియజేస్తున్నది.

చంద్రునిపై దిగిన వాహనం "లూనా ఖోడ్-2" అనే పుడమివన్నువని బోధం పరిశోధన కేంద్రం డైరెక్టర్ హెచ్ కమినస్కీ అన్నారు.

1970 నవంబరు 17 వ తేదీన ప్రయోగించిన లూనా.17 అంతరిక్షనౌక చంద్రునిపై లూనాఖోడ్.1 ని వదిలిన విషయం పాఠకులకు విదితమే

చంద్రుని దక్షిణ-పశ్చిమభాగంలోని వెలుగు వున్న ప్రాంతంలో లూనా.20 దిగింది అదే అచ్చంగా ఏ ప్రాంతంలో లూనా - 20 దిగిందో తెలియలేదు.

టాస్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 22

లూనా.20 చంద్రునిపై విజయవంతంగా దిగిందని టాస్ ప్రకటించినట్లు మాస్కో రేడియో నేడు తెలిసింది.



పేదప్రజల ప్రతినిధి పూడిని గెలిపించండి

సినీ నటులు నాగభూషణం విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 21

పిలూరు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పూడి అప్పలస్వామికి తన విజయం చేకూర్చవలసిందిగా ప్రముఖ సినీనటులు శ్రీ నాగభూషణం నేడు ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

శ్రీ నాగభూషణం చేసిన ఆకటనలో ఇలా ఉంది:

"ఈనెల 27 వ తేదీన పేటాలో జరగబోవు బహిరంగ సభలో మిమ్మల్ని ప్రత్యక్షంగా నా అభిప్రాయం చెప్పాలని దున్నాను. కాని కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేక పోతున్నందుకు చింతిస్తున్నాను.

ఓటు ఎలుగు తెలిసిన మీకు నేను చెప్పేది ఏముంది. ఓటు ఎవరికేయాలో నాకంటే మీకే బాగా తెలుసు. నేను వత్తిడి చేసరు. కమ్యూనిస్టు అభ్యర్థికే వేస్తారు మీ ఓటు. ఎందుకో తెలుసా, కామ్రేడ్ పూడి (అతను) పేద ప్రజల ప్రతినిధి కార్మికవర్గంలో పుట్టి పెరిగినవాడు. మీ కష్ట సుఖాలు తెలిసినవాడు.

కాని కాంగ్రెసుపార్టి అభ్యర్థులు అలా అనుకోవడం లేదు. మీకు ఏమీ తెలీదని వాళ్ళ ఉద్దేశం. అందుకే బంగ్లాదేశ్ విముక్తికిపోరాడిన పార్టీ, వాళ్ళ పార్టి నాయకురాలే కారణమని చెబుతున్నారు. కాని మీకు తెలుసు, ఆ విజయం ఏ ఒక్క పార్టీది కాదని. దేశంలోనున్నపార్టీలని, అందరు వ్యక్తులు అని ఇందిరమ్మ పేరు చెప్పి ఓట్లడుగుతున్నారు. చెట్టుపేరుచెప్పి కాయలమ్ముకున్నట్లు తీరా వీళ్ళు గెలిచిన తర్వాత ఆమె మాటవింటారనే నమ్మకమేమిటి?

ఆమె భూసంస్కరణల ప్రవేశపెట్టమంటే. ఎడిపోయిన బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంపట్టించుకున్నదా? నాకు నమ్మకం పోయింది. ఈమె నన్నేంచేస్తుందని ఎవరు తిగింది. రేపు వచ్చే ప్రభుత్వం అలా చేయదని గ్యారంటీ ఏమిటి?

అందుకే ఇంకైన ప్రతిపక్షం అనేదీలో అవసరం. అందుకే కష్టజీవుల పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టి అభ్యర్థులకు ఓటిచ్చి గెలిపించాలని కోరుతున్నాను."

జర్మనీ విమానం దారి మళ్ళింపు

ఢిల్లీ నుండి బయలుదేరిన 45 నిమిషాల్లో

ఫ్రాంక్‌ఫర్ట్ (పశ్చిమజర్మనీ), ఫిబ్రవరి 22

ఇలవం తంగా దారి మళ్ళింపబడిన పశ్చిమ జర్మనీ విమానం యీరోజు సురక్షితంగా ఎడెన్‌లో దిగింది.

ఈ విమానంలో వున్న 188 మంది ప్రయాణీకులలో చనిపోయిన అమెరికా సెనెటర్ రాబర్టు కెనెడి కుమారుడు వున్నాడు. భారతదేశంమీదుగా విమానం ప్రయాణం చేస్తుండగా విమానాన్ని దారి మళ్ళించటం జరిగింది.

ఉదయం 9 గంటలకు విమానం ఎడెన్‌లో దిగిందని లూఫాన్‌సా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి చెప్పాడు. ప్రయాణీకులందరు సురక్షితంగా వున్నారని ప్రతినిధి చెప్పాడు.

ఢిల్లీనుండి తెల్లవారుఝామున ఒంటి గంటకు బయలుదేరింది. బయలుదేరిన 45 నిమిషాల్లో విమానాన్ని స్వాధీనం చేసుకోవటం జరిగింది.

విమానాన్ని మళ్ళించిన వ్యక్తులెవరు అనేది ఇంకా తెలియవలసి వుంది. ఈ విమానం ఫ్రాంక్‌ఫర్ట్ నుండి లోస్కో వెళుతుండగా దారి మళ్ళించటం జరిగింది

రాబర్టు కెనెడి హంతకుడు జోసెఫ్ కెనెడి ఢిల్లీలో విమానంలో ఎక్కాడు. జోసెఫ్ కెనెడి ఇటీవల తనచిన్నాన్న ఎడ్వర్డ్ కెనెడితో కలిసి బంగ్లాదేశ్‌లో పర్యటించాడు.

విమానం ఢిల్లీనుండి బయలుదేరిన 45 నిమిషాల్లో ముగ్గురు వ్యక్తులు వచ్చి దారి మళ్ళించవలసిందిగా పైలట్‌నుకోరారు అంటూ విమానంకప్తానీ మీదుగా పోవలు వుండగా ముగ్గురు వ్యక్తుల బృందంమీద తొంబాయి మీదుగా పర్షియా జలసంధి ప్రాంతం వైపుగా విమానం వెళ్ళిపోయింది.

మహిళలు శిశువులు విడుదల

విమానంలోని మహిళలను శిశువులను ఎడెన్‌లో విడిచి వచ్చినట్టు లూఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి చెప్పాడు.

బూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పేదల ఐక్యత

మడికొండలో రావినారాయణరెడ్డి పిలుపు

వరంగల్, ఫిబ్రవరి 22

పెగడపల్లిలో గత శనివారం హరిజన పేదపై భూస్వాములు దాడిచేసి శ్రీ వీర మల్లును దారుణంగా హింసించి పశువధ దహనం చేసిన హీనమైన కృత్యాన్ని దృష్టిలో పెట్టుకుని భూస్వామ్య వర్గాల అరాచకానికి వ్యతిరేకంగా పోరాడేందుకు పీడిత ప్రజలంతా సమైక్యం కావాలని తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట యోధుడు శ్రీ రావి నారాయణరెడ్డి విన్న మడికొండ కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచార సభలో పిలుపిచ్చారు.

పరకాల కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి అయోధ్య కమలాదేవి విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ఈ బహిరంగసభకు 6 వేల మంది ప్రజానీకం హాజరయ్యారు.

పెగడపల్లి కాంగ్రెస్ భూస్వాములు, గూండాలు సాగించిన కరాళనృత్యాన్ని అయన తీవ్రంగా ఖండించారు. వేలాది

(మిగతా 2వ పేజీలో)

కాతార్‌లో తిరుగుబాటు

దోహా, ఫిబ్రవరి 22

పర్షియన్ జలసంధి రాజ్యం కాతార్‌లో ప్రధాన మంత్రి షేక్ ఖలీఫాబిన్ హమాద్ అల్‌థాని యీరోజు ఉదయం అధికారాన్ని హస్తగతం చేసుకున్నారని బహరేన్ రేడియో తెలిపింది.

కాతార్ రాజు షేక్ అహ్మద్ బిన్ అలీ అల్ థాని గతి ఏమయిందో తెలియదు. ఇరాన్‌లో రాజు పర్యటిస్తుండగా యీ తిరుగుబాటు జరిగినట్లు టోకియోలో ధృవీకరించబడని వార్తలు తెలుపుతున్నాయి.

కాతార్‌లో నూనె విక్రయం చాలా ఎక్కువగా వున్నాయి.

అంతా స్వదేశీయం
అదర్శంగా
స్వదేశీయం

అదే మీ అభిమానం చూరగొన్న

పనామా!

నాణ్యమైన భారతీయ వర్జీనియా పొగాకుల ప్రత్యేకమైన మిశ్రమం. భారతీయ నైపుణ్యం తోటి మిశ్రమం. జనాదరణ గల భారతీయ రుచికి తగినట్టి మిశ్రమం. దీనిని తయారుచేయు సంస్థ పూర్తిగా భారతీయమైనది: భారతీయ అజమాయిషీ, యాజమాన్యం మరియు నిర్వహణ.

దాని తరగతికి చెందిన వానిలో భారత దేశీయ ముద్రగల అత్యంత అధిక విక్రయంగల పనామా భారతీయ సిగరెట్ పరిశ్రమకు తలమానికంగా కొనియాడు బడుతోంది.

అంతర్జాతీయ బ్రాండ్లతో సహా, చాలా సిగరెట్లు విదేశీ యాజమాన్యం గల పని చెప్పుకోబడే వారి యదార్థం ఏమిటి? ఇవి భారతదేశంలోనే తయారైనవి అయినప్పటికీ, విశేషంగా విదేశీ యాజమాన్యం, అధికారంగల కంపెనీలచే తయారైనవి మాత్రమే! అవి డివిడెండ్లు, లాభాలు, రాయల్టీలు వగైరాల రూపంలో విదేశమారకాన్ని తగు మాత్రంగా నష్ట పరుస్తున్నాయి.

ఈ పరిస్థితితో పోలిస్తే ఎంతో మెరుగైన, ఆనందదాయకమైనది—పనామా అమూల్యమైన విదేశ మారకాన్ని భద్ర పరచటలో తోడ్పడుతోంది.

గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్, బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ



GT (P)-705-TEL

కంకి కొడవలి గుర్తుకే మీ ఓటు

మెదక్ జిల్లా ఎన్నికల రంగం

సర్వాపూర్, సంగారెడ్డి స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ ప్రచార ఉధృతి

సిద్దిపేటలో మంత్రి శ్రీ మదన్ మోహన్‌కు చుక్కెదురు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21

మెదక్ జిల్లాలోని 10 శాసనసభ స్థానాలకుగాను, 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధికార అభ్యర్థులు గట్టి సవాలును ఎదుర్కొంటున్నారు.

ఈ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు, శ్రీయుతులు మదన్ మోహన్, సి. రాజనరసింహంలో శ్రీ మదన్ మోహన్ సిద్దిపేట నియోజకవర్గంలో ప్రధానంగా ఇద్దరు ఇండిపెండెంట్ ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు.

కాంగ్రెస్‌పార్టీ అన్ని జిల్లాల్లోమాదిరిగానే ఇక్కడికూడా రీప్రపైవ అంతర్గత విభేదాలతో కాంగ్రెస్ నాయకులే ఇండిపెండెంట్‌లుగా పోటీ చేస్తున్నారు.

మెట్టు వాదానికి ఇలమైన కేంద్రాల్లో మెదక్ జిల్లా ఒకటి. తదనుగుణంగానే కాంగ్రెసుపార్టి దాదాపు 7 స్థానాలు మాజీ తెలంగాణా ప్రజాసమితి వారికి కేటా

(మిగతా 5 వ పేజీలో)

స్టేట్ బ్యాంకు ఉద్యోగుల నిరాహారదీక్షలు

యాజమాన్యం అక్రమ చర్యలకు నిరసనగా

శ్రీ పి. వి. రాజు నాయకత్వాన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 21

"స్టేట్ బ్యాంకు యాజమాన్యం ఉద్యోగుల యూనియన్‌ను విచ్ఛిన్నంచేయాలనై, పోటీ సంఘాన్ని ప్రోత్సహిస్తూ, ఇటీవలనే చేసిన ఉద్యోగులపై పగసాధింపు చర్యలకు పాల్పడి, బ్యాంకు కార్యకలాపాలకు అవరోధం కల్పించి, ఉద్యోగులను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు నిరసనగా. నేటినుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్‌బ్యాంకు స్టాఫ్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రాజు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

పాతబస్తీలోని స్టేట్ బ్యాంకు సమీపాన ప్రత్యేకంగా నిర్మించిన శిబిరంలో నిరాహార దీక్ష ప్రారంభమైంది.

శ్రీ రాజుతోపాటుగా మరో 7 గురు ఉద్యోగులు శ్రీయుతులు ఇ. రాములు, మహమ్మద్ సాదిక్, పి. ఎస్. ఎస్. శాస్త్రి, ఎం. వి. యన్. ప్రసాద్ కె. సత్యన్నారాయణ, వి. పాండురాజు, బి. ఆర్. కె. రావు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిరాహార దీక్ష కార్యక్రమాన్ని సిటీ కమ్యూనిస్టు కమిటీ నాయకులు శ్రీ తమ్మిన బోతరాజు ప్రారంభించుతూ యాజమాన్యం అడుగుతున్న అక్రమ చర్యలను అరికట్టుటకు కార్మికులు ఐక్యతతో నిలబడాలని, కార్మిక హక్కుల సాధనకై జరిపే పోరాటానికి పూర్తి సహకారం అందించగలమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తోన్నంగి సత్యనారాయణ ప్రసంగిస్తూ సోషలిజం, ప్రజాస్వామ్యం అని వల్లించే ప్రభుత్వం మేనేజిమెంటు నిరాహారాన్ని అరికట్టడానికి పూనుకొంటున్నాయని విమర్శించారు.

శ్రీ రామమూర్తి (పి అండ్ టి) మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల సంఘీభావాన్ని వ్యక్తంజేసారు.

ఆ తరువాత ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావు మాట్లాడుతూ ఒకే పరిశ్రమలో ఒక యూనియన్ వుండాలని కొందరికార్మికులు ఎదే ఎదే వల్లించుతూ మరొక ప్రక్క పోటీ సంఘాలను ప్రోత్సహించే అక్రమ చర్యలను విమర్శించారు.

తమిళనాడు స్టేట్ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. యస్. ఎ. కాంఖరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ జరిపిన పోరాటాలు ఇతర రాష్ట్ర బ్యాంకు ఉద్యోగులను ఉత్తేజపరిచాయన్నారు.

ఎస్సెమెన్టీ యూనిట్ అధ్యక్షులు శ్రీ కె. రామమోహన్‌రావు వందన సమర్పణ జేశారు.

ఉద్యోగుల ఆందోళన పట్ల శ్రీ చలసాని సంఘీభావం

నేటి బ్యాంకు ఉద్యోగుల దుస్థితను విచ్ఛిన్నం చేసే దురుద్దేశంతో పోటీ సంఘాన్ని పెట్టి ప్రోత్సహిస్తూ, ఉద్యోగుల్ని అక్రమ బదిలీలతో, బార్జీషీట్లతో కక్ష సాధింపులకు పూనుకొన్న యాజమాన్యం అక్రమపై జరిపి ఖండించుతూ ఎట్టిన కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నం ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఉద్యోగులు జరుపుతున్న ఆందోళనకు తమ అండదండలను తెలియజేశారు.

టెండరు నోటీసు

మేనేజరు, ప్రభుత్వ పాల సరఫరా పథకము, విజయవాడ వారి ఆఫీసు నుండి రూ॥ 5-15 పైసలు చెల్లించి ఆఫీసు పని చేయు దినములలో ఆఫీసు పని చేయు కాలమందు పొందవచ్చును.

టెండర్లు తే. 6-3-72 తేదీన సాయంత్రము గం॥ 3-30 ని॥ లకు టెండరుదారు సమక్షమున తెరువబడును.

టెండరు విలువు చేయుటకు గాని, లేదా రద్దు చేయుటకు గాని ఏ గడువ సంతకము చేసినవారికి పూర్తి అధికారము కలదు.

[సం] వి. రాజగోపాలరాజు
మేనేజరు

నమ్మగ పాల సరఫరా పథకము
విశాఖపట్నము - 10

నిక్సన్ - చౌ-ఎన్-లైల నిర్ణయాన్ని ఆసియా ఆమోదించదు

శ్రీమతి గాంధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఆసియాదేశాల భవితవ్యాన్ని నిర్ణయించేందుకు ప్రస్తుతం నిక్సన్-చౌ-ఎన్-లైలు పెకింగ్‌లో ఎదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని భారత్ కానీ, ఇతర ఆసియా దేశాలు కానీ ఆమోదించవని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

మైత్రి సంబంధాలను ఏర్పాటుచేసుకునే ఉద్దేశంతో ఆ ఉభయదేశ నాయకులు చర్చలు జరిపితే దాన్ని అందరూ హర్షిస్తారు. అంతేగాని, ప్రపంచంలో ఒక కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేసేందుకు అక్కడ చర్చలు జరుగుతున్నాయన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే విషయం తీసుకొని నిర్ణయానికి భారతదేశం (చిన్న దేశమే కావచ్చు) ఎంత మాత్రం కట్టుబడిపోదదు" అని ప్రధాని శ్రీమతి గాంధీ స్పష్టీకరించారు.

చిన్న దేశాల భవితవ్యాన్ని అగ్రరాజ్యాలు నియంత్రిస్తుండ గలవన్న భావనకు కాలదోషం ఎట్టిందని నియంత్రాం ప్రజలు రుజువు చేశారని ప్రధాని అన్నారు.

39 వేల టన్నుల ఆహారధాన్యాల సరఫరా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఆహార ధాన్యాల సహాయక కార్యక్రమం క్రింద భారత దేశం ఇంతవరకు 39 వేల టన్నుల ఆహార ధాన్యాలను బంగ్లాదేశ్‌కు సరఫరా చేసింది.

ఈ కార్యక్రమం క్రింద లక్ష టన్నుల ఆహార ధాన్యాలను 4 లక్షల టన్నుల గోధుమలను సరఫరా చేయవలసి వుంది.

తమిళనాడులోని మూడు జౌళి మిలుల స్వాధీనానికి నిరయం

—కేంద్రంచే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

తమిళనాడులోని, మూతబడిన మూడు జౌళి మిల్లులను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అదు మూతబడినమిల్లుల వ్యవహారాలను పరిశీలించి విధిత్తం కొంత కాలం క్రితం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది ఈ కమిటీ సిఫారసుల ప్రాతిపదికపై కేంద్రం పై విన్నయాన్ని తీసుకున్నది. మిగతా మూడు మిలుల విషయంపై కమిటీ నివేదికకొసం ప్రభుత్వం వేచివున్నది.

మూసివేయబడిన మిల్లుల కార్మికుల డిమాండ్లను ఇంకనూ కోయంబత్తూరు జిల్లాలోని 30 వేల మంది జౌళి కార్మికులు ఫిబ్రవరి 12 నుండి సమ్మె చేస్తున్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి

బలీయమైన ప్రతిపక్షం అవసరం : కొమ్మూరు సభలో కపర్దీ ఉద్ఘాటన

కొమ్మూర, ఫిబ్రవరి 21

అవినీతి, అందగొండితనం, అశక్తి పక్షపాతాలకు అలవాలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణంలో సాగిస్తున్న అరాచక పాలనను ప్రతిఘటించి అదుపులో పెట్టాలంటే బలీయమైన ప్రతిపక్షం ఉండడం ఎంతైనా అవసరమని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. వి. యస్. కపర్ది గురువారాత్రి కొమ్మూర బహిరంగసభలో అన్నారు.

మనరాష్ట్ర కాంగ్రెసు పెద్దలు వారి ముఠారాజకీయాలకోసం, వారి అధికారంకోసం స్వార్థంకోసం, తెలుగుజాతికే చిప్పపెట్టడానికి తెగించారని అన్నారు.

అత్తిలి నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కలిపిండి భీమరాజు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శ్రీ కపర్ది ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

గత మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెసు పార్టి పెద్ద దాగ్దానాలు చేసింది. ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. ఎన్నికల్లో పెద్ద మెజారిటితో అంటే 287 స్థానాలకు 210 స్థానాలలో కాంగ్రెసు గెలిచింది.

దీనితో కాంగ్రెస్ సుస్థిరతకు ఎలాంటి భయం లేకపోయింది. ఎంతటి పనినయినా చేయగల స్థితిలో ప్రభుత్వం ఉంది. కాని చేసిన వాగ్దానాలను కాంగ్రెస్ అమలు చేసిందా? లేదు! పైగా ప్రజల బాధలు నానాటికి పెరిగాయి. రైతాంగం పన్నుల భారంతో కృంగిపోతోంది.

వ్యవసాయ కార్మికుల అర్ధ నిరుద్యోగంతో సరాసరి యాతనపడుతున్నారు.

నిరుద్యోగుల సంఖ్య అంతరంతరా పెరుగుతున్నదేతప్ప తరగడంలేదు. తద్వారా వారు దేశ సంపదను పెంచకపోగా, సమాజానికి భారమవుతున్నారు! మానసికంగా చిత్రవధకు గురి అవుతున్నారు. ఇది దారుణమైనదికరస్థితి. ప్రభుత్వానికి యీ సమస్యలు పరిష్కరించడం చేతకాదా? చేత నవుతుంది! కాని తమ స్వార్థ ప్రయోజనాల కొసం అధికార దాహంతో ప్రజానీకాన్ని బలి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడింది.

కనుక ప్రజా పోరాటాలకు ముందుండి, పేద ప్రజల హక్కుల కోసం పోరాడే శ్రీ కలిపిండి భీమరాజును ఎన్నుకుని కానున సభలో ప్రభుత్వ నిరంకుశత్వాలను ప్రతిఘటించే బలీయమైన ప్రతిపక్షం ఏర్పడేందుకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను

అంతకుముందు సభ ప్రారంభంలో శ్రీ కలిపిండి భీమరాజు ప్రసంగించారు.

రాష్ట్ర ధాన్యాగారంగా, అన్నపూర్ణగా పేరుపొందిన పశ్చిమ గోదావరిజిల్లాలోని కుంచర 7 రూపాయలు అమ్మే దుస్థితిని ఈ కాంగ్రెస్ తెచ్చిపెట్టిందన్నారు. కాంగ్రెస్ పెద్దల ఎన్నికల వాగ్దానాలకు మోసపోకూడదని విజ్ఞప్తి చేశారు.

"చర్చలకు అవకాశం లభించింది"

నిక్సన్‌కొసం ఏర్పాటుచేసిన విందులో చౌ-ఎన్-లై ప్రసంగం

పెకింగ్, ఫిబ్రవరి 21

చైనా ప్రభుత్వఆహ్వానాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షులు నిక్సన్ పెకింగ్ వచ్చారని, ఆయన ఏర్పాటనమూలంగా ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాలను ఏర్పాటు చేసుకునేందుకు తర్వాంచే అవకాశం కలిగిందని చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేటి రాత్రి ఇక్కడ అన్నారు.

నిక్సన్‌కోసం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. విందుకు మావో కూడా హాజరయ్యారు.

అమెరికా, చైనాలు గతంలో ఎప్పుడూ మైత్రి పూర్వక సంబంధాలనే కలిగివున్నాయి. అయితే గత 20 ఏళ్లుగా మాత్రం ఆ సంబంధాలు తెగిపోయాయి. అందుకు కారణం అందరికీ తెలిసిందే.

చైనా, అమెరికాల సామాజిక వ్యవస్థల మధ్య మౌలికమైన విభేదాలున్నాయి. అలాగే ఉభయ ప్రభుత్వాల మధ్యకూడా పెద్ద విభేదాలు ఉన్నాయి. అయితే, (1) దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపట్ల పరస్పర గౌరవం (2) ఒకరిపై మరొకరు దురాక్రమణ చేయకుండా వుండడం (3) ఒకరి అంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకపోవడం (4) పరస్పర సమానత్వం (5) శాంతియుత సహజీవనం అనే పంచసూత్రాల ప్రాతిపదికపై ఈ ఉభయ దేశాలు మామూలు సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి ఆ విభేదాలు అడ్డురావు అని చైనా ప్రధాని అన్నారు.

చైనా ప్రజలు అమెరికాతో యుద్ధం కోరడంలేదని 1956 లోనే చైనా ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేసింది. అందుకే ఒక దోస్త సమావేశమై తర్చలు జరపాలని చైనా ప్రభుత్వంకోరుకుంటున్నది అని చౌ-ఎన్-లై అన్నారు.

నిక్సన్ సమాధానం

అంతకు అమెరికా అధ్యక్షుడు నిక్సన్, చౌ-ఎన్-లై ప్రసంగానికి సమాధానమిస్తూ ఇలా అన్నారు.

"మన ఉభయ దేశ ప్రజల మధ్య శతృత్వం వుంటే ప్రపంచ భవిష్యత్తు అంధకారమయంగా వుంటుంది.

మనం ఈ క్రింది విషయాలను గుర్తించాలి. గతంలో మనమధ్య పెద్ద విభేదాలు ఉన్నాయి. నేడు కూడా ఉన్నాయి. అయితే ఆ విభేదాలను తొలగించే ఉమ్మడి ప్రయోజనాలు కూడా మనకు ఉన్నాయి. ఆ ఉమ్మడి ప్రయోజనాలు మనల్ని ఏకం చేస్తాయి. మన మధ్య ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా తీసివేయకపోయినా కనీసం అభిప్రాయం ఇరువైపుల నుండి వర్గించుకోవాలి చైనా మనం ప్రయత్నించవచ్చు. విశ్వశాంతి, విశ్వన్యాయం అనే లక్ష్యసాధనకు ఈ రోజుల్లో మనం ప్రయత్నిద్దాం.

మనం శత్రువులుగానే వుండిపోవలసిన కారణంలేదు. మీరు మా భూభాగాన్ని కానీ, మేము మీ భూభాగాన్ని కానీ కోరుకోవడం లేదు. ఒకరిపై ఒకరు పెత్తనం చెలాయించాలని కూడా కోరుకోవడంలేదు. మనలో ఎవ్వరమూ కూడా ప్రపంచాన్ని పరిపాలించాలనుకోవడం లేదు.

"ఎన్నో కర్తవ్యాలను తక్షణమే నిర్వర్తించవలసి వుంది. కాలం నాగిపోతోంది. ప్రపంచం ముందుకు పోతోంది. ఒక్క రోజునకాదు, ఒక్క గంటనుకాదు వృథా పరచరాదు" అని చైర్మన్ మావో రాశారు. నూతన, ఉత్తమ ప్రపంచాన్ని సృష్టించడానికి మన ఉభయదేశాల ప్రజలకు యిప్పుడు అవకాశం దిక్కింది, ఇదే అదను.

కొత్తగూడెం ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

అభివృద్ధి విరోధకులకు కేంద్రంగా ఉంది. మాజీ సిండికేట్లు, మాజీ స్వతంత్రపార్టీవారు కాంగ్రెస్‌లోనే తిష్టవేసుకున్నారు. భూస్వాములు, స్మార్తనవర్గాలకు, దొంగవ్యాపారులకు, బ్లాక్‌మార్కెటియర్లు ఈ రాష్ట్ర కాంగ్రెసులో కుటుంబసభ్యులుగా ఉన్నారు.

ఈ అభివృద్ధి విరోధక శక్తులను ఓడించడానికి కమ్యూనిస్టుపార్టీ నిలబడ్డది. ఈ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కానసభలో ఎలా ఖండించాలో ఎండగొట్టాలి. ప్రజాతంత్ర విప్లవాత్మక ప్రతిపక్ష పాత్రను కమ్యూనిస్టుపార్టీ మాత్రమే నిర్వహించగలదని శ్రీ ఎస్. కె. కృష్ణన్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను శ్రీ కృష్ణన్ తీవ్రంగా విమర్శించారు.

ఆర్థిక వ్యవస్థలో స్వాలంబనం పేరుతో సమ్మెలపై నిషేధాలు విధించడానికి కాంగ్రెస్ పూనుకుంటున్నది అంటే దాని ఆర్థాంగుత్తపెట్టుబడి దార్లకు మరిన్ని మినహాయింపు నివ్వడమే కార్మిక వర్గానికి ఉన్న కనీస హక్కు యునియన్ హక్కు. సమ్మె హక్కునువారికి లేకుండాచేసే కార్మికవర్గంపై మరిన్ని భారాలు మోపడానికే కాంగ్రెసు ఈ దుర్య చేయదుతున్నది అని శ్రీ కృష్ణన్ స్పష్టపరిచారు.

శ్రీ కృష్ణన్ ప్రసంగాన్ని శ్రీ సుధాకర రెడ్డి తెలుగులోకి అనువదించారు.

కాంగ్రెస్ బూటక ప్రచారాలు

కాంగ్రెస్ తానేవో పెద్ద పెద్ద ఎనుబడి చేశానంటూ ప్రచారం చేసుకోవడాన్ని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. గిరి ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ తానిచ్చినవని చేసిన వందలాది హామీలలో తక్కువ మందికి పరిష్కరించుకునేందుకు ఇంతకాలానికి ఒకటి రెండు చర్యలను మాత్రం చేపట్టింది. ఈ మాత్రం దానికి తానేవో పెద్ద పెద్ద పనులు చేశానంటూ చెప్పుకోవడం హాస్యాస్పదం అని శ్రీ గిరి ప్రసాద్ తెలిపారు.

దేశ రాజధానిని అంత బహిరంగంగా రాసింది ఈ కాంగ్రెస్‌వారే. మాజీరాజులకు రాజభరణాలు, ప్రత్యేక హక్కులు ఇచ్చింది కూడా ఈ కాంగ్రెస్ వారే వారు చేసిన వందలాది తప్పులలో ఒకటి రెండు సరిదిద్దు కోడానికి కొద్ది చర్యలు చేపట్టారు రాజ్యాంగం సవరించాలనీ రాజభరణాలు రద్దు చేయాలనీ బ్యాంకులు జాతీయం చేయాలనీ కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు గొప్పలు చెప్పుకోడం అని అయన ప్రశ్నించారు.

పేద కార్మిక ప్రజల దాజీ కమ్యూనిస్టు పార్టీ దాజీని కానసభలో ప్రతిపాదించే శ్రీ కొమరయ్యను గెలిపించుకోవాల్సిందిగా ప్రజలకు శ్రీ గిరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాజేశ్వరరావుకూడా ప్రసంగించారు.

సభానంతరం ఇమ్మం భద్రాదులంకకు చెందిన బృందాలచే బుర్రకథ, నాటికల ప్రదర్శన జరిగింది.

సచివాలయంముందు ధర్నా ప్రారంభం

110 పాఠశాలలనుండి 110 మంది ఉపాధ్యాయులు చేరి

హైదరాబాదు, ఫిబ్రవరి 22

సచివాలయ కార్యాలయం ముందు తెలంగాణా ఎయిడెడ్ అండ్ నేషనలైజ్డ్ స్కూల్స్ టీచర్స్ గిల్డ్ ధర్నాను ధర్నా నేటి ఉదయం 10 గంటలకు ఉత్తేజకరమైన వాతావరణంతో ప్రారంభమైంది.

మూడు రోజులపాటు ఈ ధర్నా జరుగుతుంది. నేటి ధర్నాలో మొత్తం 110 పాఠశాలకు చెందిన 110 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లోగడ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమ్మె నివారణ జరగడానికి ముందు 30-9-1970 నాడు జరిగిన ఒప్పందాన్ని ప్రభుత్వం ఉల్లంఘించడానికి నిరసనగాను, ఎయిడెడ్ పాఠశాల ఉద్యోగులకు డి.ఎ. ఇంకదన్ అలవెన్సులు తిరస్కరించడం ద్వారా వివక్షను చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులు ధర్నా జరుపుకున్నారు.

నేటి ధర్నాలో 32 బాలికల పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 32 మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడం ఒక విశేషం. ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. టి. సంఘ అధ్యక్షులు శ్రీ ఐ. వి. శాస్త్రిరావు ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి, విశ్వయాత్మక పోరాటాలను ఆయన అభినందించారు. రాష్ట్రంలో అనేక పరిష్కారమే కాకుండా ఎప్పుడూ పెండింగ్‌లో ఉండున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమైక్య పోరాటం తప్పనిసరిగా జరగాల్సి ఉందని ఉద్ఘాటిస్తూ పదవుడు నాయకులు ప్రసంగించారు.

రావి నారాయణరెడ్డి పిలుపు

(1 వ పేజీ తరువాయి)

మంది ప్రశాంతంతో ఆయ్రపదంగా జరుగుతున్న కమ్యూనిస్టుపార్టి బహిరంగసభను చూసి కన్నుమట్టిన కాంగ్రెస్ గూండాలు సభపై రాళ్ళుపరిశి విఘ్నం చేయడానికి ప్రయత్నించారని రావి నారాయణరెడ్డి ఆరోపించారు. కమ్యూనిస్టుపార్టి సభలను దెబ్బతీయడానికి, దాడులు చేయడానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హనుమగ్రీవాచారి తీవ్రంగా యత్నిస్తున్నారు.

సభలో శ్రీ రావి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ ఇంకా యిలా అన్నారు:

గత పాలకేళ్ళ పాలనలో దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషించింది కాంగ్రెస్. మిశ్రమ ఆర్థిక విధానం పేరిట పైకిపేట రంగాన్ని ప్రోత్సహించింది కాంగ్రెసే నటించగా కీలకమయిన పరిశ్రమలు గుత్తపెట్టుబడిదార్లస్వార్థపరులకు అప్పగించటం దేశ ఆర్థిక వ్యవస్థపై 75 గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలు పెత్తనం సాగిస్తున్నాయి. దీని దుష్ఫలితాలే నిరుద్యోగం, కార్మికులు రైతుల్లో అశాంతి.

అయినప్పటికీ అశక్త జీవులైన "పోష్ట్" పేరుతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. శాంతియమైన ప్రజాస్వామ్యం నుండి కాంగ్రెస్ గూండాలు సభపై రాళ్ళుపరిశి విఘ్నం చేయడానికి నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని రావి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పాలనలో పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషించింది కాంగ్రెస్. మిశ్రమ ఆర్థిక విధానం పేరిట పైకిపేట రంగాన్ని ప్రోత్సహించింది కాంగ్రెసే నటించగా కీలకమయిన పరిశ్రమలు గుత్తపెట్టుబడిదార్లస్వార్థపరులకు అప్పగించటం దేశ ఆర్థిక వ్యవస్థపై 75 గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలు పెత్తనం సాగిస్తున్నాయి. దీని దుష్ఫలితాలే నిరుద్యోగం, కార్మికులు రైతుల్లో అశాంతి.

అయినప్పటికీ అశక్త జీవులైన "పోష్ట్" పేరుతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. శాంతియమైన ప్రజాస్వామ్యం నుండి కాంగ్రెస్ గూండాలు సభపై రాళ్ళుపరిశి విఘ్నం చేయడానికి నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని రావి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పెద్దలు ప్రదర్శనం చేస్తున్నారు. గణంలో వున్నది సుస్థిర ప్రభుత్వమేగాని అనేక సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. భూసంస్కరణ ఏమిటి చట్టం ఎందుకు అమలు చేయలేదు? ఈ ప్యూడల్ పెట్టుబడిదారీ ప్రభుత్వం ఎలాంటి ప్రగతిశీల కార్యక్రమాలను తీసుకోదు.

అందుచేత ప్రతి రంగంలోనూ కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి కమ్యూనిస్టు అభ్యర్థులను కానసభకు ఎన్నుకోవలసిందిగా కోరుతున్నారు.

సభకు శ్రీ రిఘుపతిరెడ్డి రాజగోపాల్ అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి ఆదుల్ల కమలాదేవి ప్రసంగిస్తూ సామాన్య ప్రజలు సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులకు తోడ్పడవలసిందిగా కోరారు. పేద ప్రజలు బూటకపు వాగ్దానాలు చిన్నున్న మంత్రులను ఆదుల్ల రామచంద్రారెడ్డి విమర్శించారు.

కోయంబత్తూరు జౌళి కార్మికుల పికెటింగ్

—150 మంది అరెస్టు

కోయంబత్తూరు ఫిబ్రవరి 22

కోయంబత్తూరులో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు ముందు, దక్షిణభారత మిల్లుయజమానుల అసోసియేషన్ ముందు పికెటింగ్ జరిపిన 150 మంది జౌళి కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

తమ్మల్ని పుల్లంఘించి ఒకటోట గుమి కూడారన్న ఆరోపణపై కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

డి. యం. కె. నాయకత్వాన నున్న లేబర్ యూనియన్ సమ్మె పోరాటంలో భాగస్వామిగా వున్నప్పటికి పికెటింగ్‌లో పాల్గొనలేదు.

మరో నలుగురికి కమ్యూనిస్టుపార్టీతో డ్రాటు

రాజమండ్రి, ఫిబ్రవరి 21

తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరేవు పంచాయతీ వర్గం నుండి శ్రీ కానేటి మోహనరావును కొత్తపేట నుండి శ్రీ యం. వి. యస్. సుబ్బరాజును, రామచంద్రపురం నుండి శ్రీ పి. జానకి రామయ్యను, చెమ్మూడు నుండి శ్రీయుత్తు వెంకటరావును బలపరచాలని జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

పార్టీ అనుయాయులు ఓటర్ల పై అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసిందిగా జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

శ్రీ చలసానికి రు. 116 విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 20

భాస్కరరావుపేటలో శ్రీ గుత్తికొండ తులసయ్య అధ్యక్షతన శ్రీరాము పాతఇనుము వ్యాపారస్తుల సమావేశం జరిగింది.

సమావేశంలో తూర్పు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చలసాని వెంకటరత్నం విజయానికి కాంక్షించుతూ రు. 116 లు ఎన్నికల నిధికి విరాళం యిచ్చుటకు తీర్మానించారు. (వి. మ.)

అరయణ్ కుప్పంలో డి. యం. కె అభ్యర్థికి కమ్యూనిస్టు తోడ్పాటు

కరైకాల్, ఫిబ్రవరి 21

పుదుచ్చేరి శాసనసభకు అరయణ్ కుప్పం నియోజకవర్గంనుంచి జరుగనున్న ఉప ఎన్నికలో డి. యం. కె. అభ్యర్థికి మద్దతునివ్వడానికి తమిళనాడు రాష్ట్రకమ్యూనిస్టుసమితి కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ఈ విషయాన్ని పుదుచ్చేరి ఆరోగ్య మంత్రి శ్రీ వి. సుబ్బయ్య పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఉపఎన్నిక మార్చి 11 న జరుగనున్నది. ఈ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పి. సి పుదుపోత్తను రెడ్డియారు, డి. యం. కె అభ్యర్థిగా శ్రీ వాండురంగం పోటీచేస్తున్నారు.

శ్రీ కృష్ణన్ విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

పేదను విచక్షణగా వినియోగించుకుంటున్నాయి."

"సిండికేట్, స్వతంత్ర పార్టీ లకువెందిన వారంతా కాంగ్రెసులోకి తిరిగి రావడం యాదృచ్ఛికమైనదేమీ కాదు. కాంగ్రెసులో విద్రోహాన్ని కొనసాగించడానికి గాను మితవాద శక్తులు ఒక పథకం ప్రకారం చేశాయి. తెలంగాణాలో విద్రోహాన్ని వర్గాలు కాంగ్రెస్‌లో జేరాయి. ఇప్పుడు వీరంతా ఒకటిగా తయారై ఇందిరాగాంధీ పేరుతో ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తమ జీవన పరిస్థితులు అధ్వాన్నంగావడానికి ఈ శక్తులే కారణమని ప్రజలు తెలుసుకోవాలి" అని అన్నారు.

సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచే విధంగా కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజానీకం కోరుతున్నారు. ప్రజలను మోసం చేయాలన్న ఎత్తుగడేగాని, అది సరికాదు గాదు. ఎందువలనంటే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ఎన్నడూ అస్థిరత్వ సమస్యను ఎదుర్కొనలేదు. పెద్ద మెజారిటి అసభలో వున్నది. ప్రగతిశీల దర్యాప్తులు అమలుపరచడమనేది ప్రధాన సమస్య.

కాంగ్రెసువారు క్రింద సుస్థిరతనేది కేవలం అ.పిత పిరగేందుకు, భూస్వాములు బ్లాక్ మార్కెటర్ల, గుత్తపెట్టుబడిదార్లస్వార్థ ప్రయోజనాలకు మాత్రమే.

సుస్థిరత వున్నప్పటికీ భూసంస్కరణలు అమలుపరచలేదు. ప్రజాతంత్ర ఉద్యమాలను అణచివేసేందుకు ఉపయోగించారు. ప్రక్క రాష్ట్రాలకు నియ్యాన్ని దొంగతనంగా రవాణా చేసేందుకు కాంగ్రెసు మంత్రుల ఆశీర్వాదాన్ని మిల్లర్లు పొందారు. డబ్బు చేసుకున్నారు. ధరలు పెరిగాయి.

ప్రగతిశీల సంస్కరణలు జరిపేందుకు సుస్థిరత గ్యారంటీకాదని ప్రజలు గుర్తించారు. సుస్థిరత వున్నంతకాలం కాంగ్రెసుపార్టి కేంద్రంలో ప్రగతిశీల దర్యాప్తులు తీసుకొనలేదని గుర్తించారు. కాంగ్రెసు చిరిక అనంతరం మెజారిటి లేని ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నప్పుడే ఎరియేన దిశలో కొన్ని గం. కార్మికులు రైతుల్లో అశాంతి.

అయినప్పటికీ అశక్త జీవులైన "పోష్ట్" పేరుతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. శాంతియమైన ప్రజాస్వామ్యం నుండి కాంగ్రెస్ గూండాలు సభపై రాళ్ళుపరిశి విఘ్నం చేయడానికి నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని రావి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పెద్దలు ప్రదర్శనం చేస్తున్నారు. గణంలో వున్నది సుస్థిర ప్రభుత్వమేగాని అనేక సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. భూసంస్కరణ ఏమిటి చట్టం ఎందుకు అమలు చేయలేదు? ఈ ప్యూడల్

విశాలాంధ్ర

1972 ఫిబ్రవరి 23 బుధవారం

మార్క్సిస్టు పార్టీ అవకాశవాద రాజకీయాలు

మార్క్సిస్టుపార్టీ సిద్ధాంత, రాజకీయపంథా ఆచరణలో అపహాస్యం వాళ్లైంది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంనుండి ఆ పార్టీ వేరుపడింది చైనా పార్టీ కేంద్ర కమిటీ 1963 జూన్ లేఖను సిద్ధాంత ప్రాతిపదికగా మార్క్సిస్టుపార్టీ ఆమోదించింది. మావోయిస్టు ముఠా సిద్ధాంతం, ఆచరణ ఎంత విచ్ఛిన్నకరమో ప్రపంచ ఘటనలు, ముఖ్యంగా బంగ్లాదేశ్ పోరాటం రుజువుపరచాయి

మావోయిస్టు ముఠా సిద్ధాంత ఎంధా దృక్కోణంనుండి మార్క్సిస్టుపార్టీ సోవియట్‌ను, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని "రివిజనిజం" అని నిందించుతూ వస్తూంది భారత-సోవియట్ స్నేహ ఒడంబడికను, బంగ్లాదేశ్ పట్ల సోవియట్ వైఖరిని మార్క్సిస్టుపార్టీ దుయ్యబట్టటానికి కారణం ఇదే. అయితే బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారత్-సోవియట్ ఒడంబడిక ఎంత మహత్తర పాత్ర వహించిందీ చరిత్రే రుజువు పరిచింది, మార్క్సిస్టుపార్టీ సిద్ధాంత పంథా చరిత్ర ఘటనల పరంపరముందు తునాతునకలయింది.

మార్క్సిస్టుపార్టీ రాజకీయపంథా ఆచరణ భారతదేశ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని హాని కలిగించింది. ప్రగతిశీల శక్తుల ఐక్యతను దెబ్బకొట్టింది. కేరళ బెంగాల్, ఐక్యసంఘటనల ప్రభుత్వాల విచ్ఛిత్తికి మార్క్సిస్టుపార్టీ అనుసరించిన పెత్తందారీ విధానం, హత్యా రాజకీయాలు ప్రధాన కారణం.

గుడ్డికాంగ్రెసు ద్వేషంతో దేశంలో వస్తున్న రాజకీయ పరిణామాలను మార్క్సిస్టుపార్టీ గుర్తించ నిరాకరించింది. గతంలోను మధ్యంతర పార్లమెంటు ఎన్నికలలోను సిండికేట్ కాంగ్రెసుతో లోపాయికారీ సర్దుబాట్లను మార్క్సిస్టుపార్టీ చేసుకుంది. మసాని, మథోత్, సంజీవరెడ్డిగార్ల కితాబులనుకూడా మార్క్సిస్టుపార్టీ పొందగలిగింది.

ఈ ఎన్నికలలో, మార్క్సిస్టుపార్టీ తీసుకున్న వైఖరి, ఆచరణ పరిశీలిస్తే ప్రధానంగా కన్పించేది అవకాశవాద రాజకీయం.

పంజాబ్‌లో పోటీ సరళి చూస్తే మార్క్సిస్టుపార్టీ, సంత్ అకాలీదళ్, జనసంఘ్ పార్టీలమధ్య "అఘటితి పొత్తు" ఏర్పడినట్టు స్పష్టమవుతున్నది. మార్క్సిస్టుపార్టీ - సంత్ అకాలీదళ్‌ల మధ్య ఒక్క నియోజకవర్గం మినహా ఎక్కడా పోటీలేదు. అకాలీదళ్ 74 సీట్లకు, మార్క్సిస్టుపార్టీ 17 సీట్లకు పోటీ చేస్తున్నాయి. ఈ మూడు పార్టీలమధ్య సీట్ల సర్దుబాటుకు ప్రయత్నిస్తున్నామని గతంలో సంత్ అకాలీ నాయకులు ప్రకటించారు

బీహారులో సిండికేట్ కాంగ్రెసు, సోషలిస్టుపార్టీలు ఎన్నికల సర్దుబాటు చేసుకున్నాయి. అత్యధిక నియోజకవర్గాలలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులను తమ పార్టీ వ్యతిరేకించబోదని సిండికేట్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వై. మీర్జా మొన్న పత్రికలవారితో చెప్పారు.

బెంగాల్‌లో సిండికేట్ నాయకుడు ప్రతాప్ చుందర్ తన కూటమి కానివక్షంలో మార్క్సిస్టుపార్టీ కూటమిని అభిమానిస్తానని ప్రకటించాడు.

ఆంధ్రప్రదేశ్‌లో సోషలిస్టుపార్టీతో ఎన్నికల సర్దుబాటుకు ప్రయత్నించామని గతంలో మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకటించాడు అంధ్రప్రదేశ్ విభజన తన లక్ష్యంగా సోషలిస్టు పార్టీ ప్రకటించింది. సమైక్యత తన లక్ష్యంగా మార్క్సిస్టుపార్టీ ప్రకటించింది. పొంతన ఎక్కడ?

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసును ఎదుర్కొంటున్న ప్రధాన రాజకీయపార్టీ కమ్యూనిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను వీలైనచోట్ల ఓడించుటే మార్క్సిస్టుపార్టీ ధ్యేయంగా పెట్టుకొని తాను డిపాజిట్లు తెచ్చుకోలేనిచోట్లకూడా పోటీ చేస్తున్నది. లేదా కమ్యూనిస్టు అభ్యర్థులను ఓడించేందుకు అభివృద్ధి నిరోధక శక్తులకు, వ్యక్తులకు తోడ్పాటు నిస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ అవకాశవాద రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏమిటి?

దక్షిణ వియత్నాంలో గెరిల్లాల బారీదాడులు

కీలుబొమ్మ ప్రభుత్వదళాలకు విశేషనష్టాలు

సైగాన్, ఫిబ్రవరి 21

మూడు అమెరికా వైమానిక స్థావరాలపై వియత్నాం విముక్తి యోధులు దాడులుచేసి రెండు హెలికాప్టర్లను, నాలుగు విమానాలను ధ్వంసం చేశారు

ఈ దాడిలో ఆరేడుగురు అమెరికా వైమానికులు గాయపడ్డారని అమెరికా వైమానికారి తెలిపాడు

సైగాన్‌కు 16 కిలోమీటర్ల దూరంలో 'బా' విమాన స్థావరంపై విముక్తియోధులు 107 యం. యం. రాకెట్లతో దాడి చేయగా ఇందులో ఐదుగురు అమెరికన్లు గాయపడ్డారు, ఒక హెలికాప్టర్‌కు నష్టం జరిగింది.

సైగాన్‌కు 24 కిలోమీటర్ల దూరంలో వున్న మరో వైమానిక స్థావరంపై 122 యం. యం. రాకెట్లతో దాడి చేయగా ఇద్దరు అమెరికన్లు గాయపడ్డారు.

గెరిల్లాల స్థావరాలపై దాడి చేసేందుకు విముక్తిదళాల హెలికాప్టర్లను కూల్చివేయటం జరిగింది. కూలిపోయిన హెలికాప్టర్లలోవున్న ఇద్దరు అమెరికన్లు చనిపోయారు.

కీలుబొమ్మ దళాలకు భారీ నష్టాలు

దక్షిణ వియత్నాంలో విముక్తి దళాలు నిన్న మొత్తం 65 దాడులు జరిపి సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వ దళాలకు విశేష నష్టం కలిగించినట్లు పోరాట ప్రాంతాల నుండి అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

సైగాన్‌కు దక్షిణంగా వున్న మెకాంగ్ డెల్టా ప్రాంతంలోను, అలాగే డానాంగ్ ప్రాంతంలోను పెద్ద యెత్తున దాడులు జరిగాయి ఈ దాడులలో 18 మంది కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులు హతమయ్యారు. మరో 47 మంది గాయపడ్డారు.

కీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాలు ఆధీనంలో వున్న అనేక కేంద్రాలను విముక్తి దళాలు యీ దాడులలో స్వాధీనం చేసుకున్నాయి.

ఇటీవల కాలంలో కీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాలకు యింత భారీ ఎత్తున నష్టాలు జరగడం బాగా ప్రథమం,

సైగాన్‌కు 50 కిలోమీటర్ల దూరంలో బెట్ పోస్టుపై గెరిల్లాలు దాడిచేసి 27 మంది కీలుబొమ్మ ప్రభుత్వ సైనికులను చంపివేశారు. ఈ బెట్ పోస్టును కూడ స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలోనే మరో 17 మంది సైనికులు గాయపడ్డారు.

కాంగ్రెస్ రాజ్యంలో బలహీనవర్గాలపై జరుగుతున్న అత్యాచారాలు - 3

గిరిజనులను పీల్చిపిప్పిచేసే వెట్టిచాకిరీ, నాము పద్ధతులు, షాహూకార్ల దోపిడీ

శ్రీకాకుళం జిల్లా సాలూరు తాలూకా అలగుడు ఎండాయతీ దిగువ మెండంగిలో 1970 మార్చిలో గిరిజన సభ జరిగింది. 7 గ్రామాల నుండి ప్రజలు సభలో పాల్గొన్నారు. గిరిజనులు వెల్లడించిన కొన్ని గాథలు ఇలా వున్నవి.

అయిదు రూపాయలిచ్చి నిలువు దోపిడీ

శ్రీ దాసపు సన్యాసి అనే గిరిజనుడు ఐదారు సత్యం అనే ఒక షావుకారు వద్ద 2 సంవత్సరాల క్రితం 5 రూ॥ అప్పు పుచ్చుకున్నాడు. గతసంవత్సరం వంటలులేక తీర్చలేదు. కాబట్టి షావుకారు పైకం వసూలు చేయటకు గ్రామం వెళ్ళినందుకు ఇత్తెపు ఖర్చులు కూడ వ్రాశాడు. ఈ సంవత్సరం 40 రూ॥ కిస్తీతో చేయగల వెండి మొత్రాడు 30 రూ॥ ఖరీదుకట్టి జమచేసుకున్నాడు. ఇదిదాకా మూడు పుగాకు కట్టలు వసూలు చేశాడు. ఇంకా బకాయి వుందంటూ చింత వండు చెల్లింప మంటున్నాడు.

రెండు పుట్లు యిచ్చి 20 పుటలు కొలవాలట!

కొండిశాపర అనే గిరిజనుడు రెండు సంవత్సరాల క్రితం రెండు పుట్ల ధాన్యం గింజలు అప్పుపుచ్చుకున్నాడు. వంటలు లేనందున జమ కట్టలేక పోయాడు, అయితే ఈ సంవత్సరం 20 ఇట్లు కొలవ మంటున్నాడు.

కొండతామర కామయ్య 4 సం. క్రితం ఒక షావుకారువద్ద రు. 30 అప్పు తీసుకున్నాడు. రు. 100 జమ కట్టాడు. ఇంకా రు. 200 లకు నోటు వ్రాశాడు, ఇంకా బాకీ వుందంటున్నాడు షావుకారు.

రు. 8/- అప్పుకు నాల్గు మణుగుల చింతపండు

పెద్ద కాదాబు అనగిరిజనుడు సంవత్సరం క్రితం ఒకరివద్ద రు. 8 అప్పు తీసుకున్నాడు ఈ సంవత్సరం ఆ గిరిజనుడు ఇంటిలో లేనప్పుడు నాలుగు మణుగుల చింతపండు బస్తాలు ఎత్తుకొని తీసుకు పోయాడు.

ఇలాంటి దౌర్జన్యాలను గురించి పోలీసులకు చెప్పడం జరిగింది. పోలీసులు వాటిని అరికట్టుటకు బదులు గిరిజనులనే బాదిస్తున్నారు. (8-4-70)

ఎస్.ఎస్.గోదావరిజిల్లా పోలవరం తాలూకా వంకవారిగూడెంలో స్థానిక గిరిజనులమధ్య కలహం వీరవ్వ, సింగరాజులపై మే 15 వ తేదీన స్థానిక భూస్వాములు కాకర్ల మోహనరావు, దాసర్ల నారాయణమూర్తి, భవ్వరాజులు కర్రలతో దాడి చేశారు. సింగరాజు తల పగిలింది. వీరవ్వకు గాయాలు తగిలాయి.

దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 24 సంవత్సరాలు అయిన తరువాతకూడా గిరిజనులు ఎంత ఘోరమైన దోపిడీకి గురి అవుతున్నారో యీ క్రింది ఉదంతాలనుబట్టి తెలుస్తుంది. లోగడ విశాలాంధ్రలో ప్రచురితమైన ఈ సంఘటనలను క్రోడీకరించి దిగువ యిస్తున్నాం.

ఈ నెల 16 వ తారీఖున భూస్వాములు వారు సాగు చేస్తున్న భూమిలో ఇల్లు కట్టడానికి ప్రయత్నించగా గిరిజనులు అడ్డగించారు. దానిపైపై ఘటన జరిగింది. సింగరాజును హోస్పిటలుకు చేర్చారు. రిపోర్టు యిచ్చిన యింతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. (21-5-71)

బంజరు సాగుదార్లపై దౌర్జన్యం

నాలూరు తాలూకా వీరఘట్టం గ్రామ గ్రూపులోని గిరిజనులకు జరిగిన పట్టాలు ఇచ్చినప్పటినుండి వారు ఆ భూములను సాగుచేసుకొనుచు గత పంటలలో నువ్వులు వండించుకున్నారు. సమీపంలో నిలక్ష్మీపురం గ్రామ భూస్వామి రంగరు రాములు మక్కువ పోలీసుల సద్దతుతో నువ్వుపంట దౌర్జన్యంగా కొయించి తీసుకొని పోయాడు తర్వాతి సాలూరు మున్సుబు కోర్టులో కేసు పెట్టి గిరిజనులు తిరుగుతూ వుండగా అదే గిరిజనులు కండిగాపం సమీపంలోని విరాళి చెరువులో జనవరిలో వూరి పేరుగా అదే భూస్వామి పోలీసుల సద్దతుతో లక్ష్మీపురం సమీపమున ఉన్న చెరువుకు చేర దీయించాడు. ఇప్పుడు గిరిజనుల బంజరు భూములు వండ కోతకు వచ్చింది దానిని కూడ అక్రమంగా తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నాడు. (16-10-71)

విశాఖ జిల్లా చింతపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ లోసంగి పోతరాజ నడుల్ తన ముఠావారి పితనంతో ముఠాఏరియా అయిన దేవుడులో వున్న భూములు చెట్లు అన్నీ తనకు చెందినవే నని చెప్పుతూ తన మాట వినని వారిని సాగుచుండి తొలగించి. వేరొకరిని నియమించి గిరిజనులను పీడిస్తున్నాడు.

సాగుచేసుకొన్న భూములనుండి బేదఖలు

గిరిజనప్రజలు మొదటినుంచి తుప్పు మోదు తొలగించుతున్న భూములనుండి వారిని తొలగించి తోటలు వేసుకుంటున్నాడు. యీయన వేయించిన జీడిమామిడి, నిమ్మ, నారంజతోటలు ఇటువంటి భూములకు చెందినవి, ఆ భూములనుండి తొలగించి ఇంటికి పిలిపించి దాచిస్తున్నట్లు తెల్లకాగితాల మీద వేలిముద్రలు వేయించుకున్నట్లు తెలిస్తున్నది. తన పశువులను అట్టి వారి పైర్ల పైకి తోలడం జరిగి తూంది. పదుల కూపు యజమానులను కలుపుకొని గిరిజనులకు కూలీలివ్వకుండా చేస్తున్నాడు. ఆమాయకులయిన గిరిజనుల వెనుకా దిక్కులేక వత్తిడికి లొంగి భూములను వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడింది

మూరా ఎరియా పద్యే అయ్యే సమయంలో ఈ సర్వేయర్లతో మిలాఖత్ అయి మంచిమంచి భూములు తన పేరుతోపర్యే చేయించుకొనుచున్నట్లు తెలియవచ్చింది

దేవూరు ఏరియాలో దాది భూమి గడ్డకు దెళ్ళపాలెం వద్ద అనకట్ట కట్టటకు కంటాక్టులుగా వుండి ప్రజలు తీసుకున్న కాలువనే తాను త్రవ్వించినట్లు చెప్పుకుని చన్న అడ్డుకట్ట మార్గం కట్టించి బిల్ పాస్ చేయించుకొన్నట్లుగూడా తెలుస్తూంది. గిరిజనులు ఈయన నుండి రక్షణ కల్పించ వలసిందిగా కోరుతున్నారు

(10-11-71)

నాగు పద్ధతి; తరతరాల బానిసత్వం;

నాగుపద్ధతిలో ఒక ఐస్తా గింజలకు ఒక సంవత్సరానికి రెండు ఐస్తాలివ్వాలి రెండవ సంవత్సరం యివ్వకపోతే రెండుకు రెండు నలుగు యివ్వాలి ఇలా పెరుగుతూ వుంటుంది. 100 మూ. గిరిజనులు అప్పు తీసుకుంటే ఏ,పిరి నెలలోగ రు. 10 యిస్తూ 10 కుంచాల ధాన్యంయివ్వటం నేపా పద్ధతి అంటాడు. అట్లా యివ్వలేకపోతే నూరు రూపాయలు అవుతుకోపాటు నూరుకుంచాల ధాన్యం చొరకట్టి రెండింటికి కలిపి నేపా రూపాయికి కుంచెడు ధాన్యం యివ్వాలి. ఈ నేపాలో చిక్కుకున్న గిరిజనుడు తామే కాకుండా తమ బిడ్డలు, మనుమలు యీ దోపిడి చక్రంనుండి తప్పించుకోలేరు, ఏదో కొద్దిగా పండించిన పంట దోపిడి దారులకిచ్చి అకలు, అడివిదుంపలు, జీడి అంబలి, చింతగింజ అంబలి తాగి జీవించవలసిన విశ్వాస పరిస్థితులున్నాయి 21.2.70

షావుకార్లు చేసే ఈ దోపిడిని రక్షించేందుకు ఎప్పుడూ పోలీసులు సిద్ధంగా వుండి గిరిజనులను అక్రమ కేసులలో యిరికిస్తు వుంటారు.

అటవీ శాఖాధికార్ల జులుం : హింసాకాండ

ఇక అటవీశాఖాధికార్లు చెప్పిన ఎసులిచ్చి గిరిజనులే పనిచేసుకుంటూ చేసి పెట్టాలి అలా చేయకపోతే అప్పుడు కేసులలో యిరికిస్తారు. వీరికోసం గ్రామాధికార్లు, కరణం, మున్సిఫు, పెత్తందారు దొడ్డి పద్ధతులు అమలుపరుస్తూ అనేక రకాల పేర్లు చెప్పి అనధికారంగా పన్నులు వసూలు చేస్తారు. వసూళ్ళకు గ్రామాధికార్లు గ్రామాలకు వస్తే వారికయ్యే ఖర్చులన్నీ గిరిజనులే భరించాలి.

గిరిజన కార్పొరేషన్ : దోపిడీ కార్పొరేషన్

గిరిజనులు యీ దోపిడినుండి విముక్తి గావించేందుకు కాంగ్రెసు ప్రభుత్వం గిరిజన కార్పొరేషన్ నెలకొల్పింది. అటవీ పంట వ్యాపారస్తులు గిరిజనులనుండి కొనరాదని నిషేధించింది కాని వ్యాపారస్తులకన్న తక్కువ ధరకు యిచ్చి కార్పొరేషన్‌లు అటవీ పంటలు కొంటున్నాయి. ఈ గిరిజనుల కార్పొరేషన్ యిస్తున్న అప్పులు కూడ యిప్పుడు యివ్వడంలేదు.

శ్రీకాకుళం జిల్లా సాలూరు తాలూకాలోని కొందరు భూస్వాములు తమ అనుచరులైన దుండగులను ప్రోత్సహించి చుట్టుప్రక్కల గిరిజనుల బెదరించి, కొట్టి, చెట్టుకట్టి వారి ఇండ్ల లోని దినుసులను, అడవి పండులను దోపిడీ చేయించారు. వారిలో ఏమ్ అప్పులు కొనలి గ్రామ ముసలబు, సాలూరు భూస్వామి పి. సత్యనారాయణరాజు తదితరులున్నారు. గిరిజనులు పోలీసురిపోర్టు యిచ్చినారు. తర్వాత మూడు రోజులకు పోలీసులు వచ్చి పెంట గ్రామం వెళ్ళి ముద్దాయిలు లేరని తిరిగి వెళ్ళి వచ్చారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. (19-2-70

కర్మ ఎస్టేట్సు అనే పేరుతో కంకణాల గ్రామం వలసగూడెంలో చింతపల్లి సరికి వెస్తున్నారు. గిరిజన చెట్లను కూడా కాయలు దులిపించి వేస్తున్నారు, గిరిజనులు అడుగుతే నందిల పంచయ్య అనే గిరిజనుని దారకాని కొట్టారు. ఇతన్ని హాస్పిటల్లో చేర్చి పోలీసు రిపోర్టు యిచ్చారు. ఇంత జరుగుతున్న పోలీసులు జిల్లా అధికారులు పట్టించుకోలేదు

కాంగ్రెస్ హయాంలో ఆంధ్రప్రదేశ్ - 16

ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న అంతులేని దుబారాకు మరో తక్కువ ఉదాహరణ ప్రభుత్వ అద్దెట్రాక్టర్ల పథకం, ఈ పథకం ప్రకారం రాష్ట్రంలో పది ప్రాంతాలలో నీరుభూముల సాగుకొరకు, అడెకు భూములను దున్నడం ఇతర మట్టిపనులు చేయడానికి ప్రభుత్వం ట్రాక్టర్లను, బుల్‌డోజర్లను మోటారు గ్రేడర్లను, బోరింగ్ యంత్రాలను అద్దెకుతిప్పి ట్రాక్టర్ల సేవలను నెరపాల్సాంది.

లాభం నష్టంలేక పాతికదికపై ఈ ట్రాక్టర్ సేవలను నడపాలని ఈ పథకం ప్రవేశపెట్టినప్పుడు ప్రకటించారు. అసెంబ్లీ అగ్రికల్చరల్ ఇంకమ్స్ కార్యాలయాలలో ఈ అద్దె ట్రాక్టర్ కేంద్రాల పనిని పరీక్షించిన పలితంగా ప్రతి ఏడాది ఈ ట్రాక్టర్ కేంద్రాలు విపరీత నష్టంతో నడుస్తున్నాయని ఆడిట్ నివేదికద్వారా బైటపడింది.

1962-63 నుండి 1967-68 వరకు ఈ పథకంద్వారా ప్రభుత్వం 1 కోటి 5 లక్షల 49 వేలు నష్టపోయింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ప్రభుత్వ ట్రాక్టర్ స్టేషన్ల దివాళా

సంవత్సరం	అద్దె ట్రాక్టర్ పథకంద్వారా నష్టం	బోరింగ్ పథకాలద్వారా నష్టం
1962—63	21 లక్షల 45 వేలు	6 లక్షల 78 వేలు
1963—64	15 .. 43 ..	7 .. 10 ..
1964—65	17 .. 90 ..	7 .. 58 ..
1965—66	18 .. 88 ..	7 .. 92 ..
1966—67	15 .. 69 ..	8 .. 10 ..
1967—68	×7 .. — ..	×8 .. 56 ..
మొత్తం	1 కోటి 9 లక్షల 35 వేలు	44 లక్షల 4 వేలు

(× గుర్తున్నవి అయిదు కేంద్రాలకు పరిమితంచేసినవి మాత్రమే)

ఇంత దారుణమైన దుబారాకు ప్రభుత్వం చెప్పిన కారణాలు చూడండి: ఈ ట్రాక్టర్లు లేదా ఇతర యంత్రాలు పాలా పాతవి, శిథిలావస్థలో ఉన్నాయి, ఇవి చేసేపని చాలా తక్కువ. పాతవి ఎందుకు కొన్నట్లు?

విదేశాల నుండి వీటికి కావలసిన విడిభాగాలు దొరకలేదట అందుచే ఎక్కువ భాగం మూత పడుకొన్నాయట. అటువంటికాంట్రాక్లుఎందుకుతీసుకున్నారు?

సుమారు 1కోటి53 లక్షల 90వేల రూపాయలు ఈ పథకంలో బూడిదపాలైంది.

విజయవాడమున్సిపల్ క్లాస్ -4 ఎంప్లాయీస్ నూతన కార్యవర్గం

విజయవాడ, ఫిబ్రవరి 21

విజయవాడ మున్సిపాలిటీలో పనిచేసే క్లాస్. 4 ఉద్యోగులు (వ్యూస్లు) సమావేశమై 1972 వ సంవత్సరానికి యీ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు బెల్లంకొండ ప్రసాదరావు అధ్యక్షుడు, షేక్ మస్తాన్‌సాహెబు ఉపాధ్యక్షుడుగా, డి. వి రంగారావు కార్యదర్శిగా. యన్ వీరన్న కోశాధికారిగా, ఎడుగుర్ని కార్యవర్గ సభ్యులుగాను, ముగ్గురు పలహారసంఘ సభ్యులను ఎన్నుకొన్నారు.

చంబల్ ప్రాంతంలో వ్యవసాయ ప్రాయోగిక పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

రాజస్థాన్‌లోని చంబల్ ప్రాంతంలో ప్రాయోగిక పథకం అమలుపరచనున్నారైన దేమిటంటే భూకమతాలను సంఘటిత సర్వదాయిక వ్యవసాయదారులు స్వచ్ఛందంగాఅంగీకరించినట్లయితే దేశంలో వ్యవసాయ మన్న 20 శాతం భూమిని సాగులోకి తీసుకరావడం సాధ్యపడుతుంది.

కోటకు సమీపంలోని ఒక గ్రామంలో ఈ ప్రాయోగిక పథకాన్ని అమెరికా నిర్వహించింది.

రాజమండ్రి పురపాలక సంఘం

పరిపాలనా నివేదికలోని అంశాలలో పెక్కులోపాలు

సాధారణ సమావేశంలో విమర్శ

రాజమండ్రి, ఫిబ్రవరి 21

రాజమండ్రి పురపాలక సంఘ సాధారణ సమావేశం తర్వాత అమోదించిన 1970-71 పరిపాలనా నివేదికలో ఉదహరించిన అంశాలలో పెక్కు లోపాలున్నట్లు వివరిస్తూ, నివేదిక అసంతృప్తికరంగా వుందని ప్రతిపక్ష నాయకులు డా॥ ఎ. వి. నాగేశ్వరరావు విమర్శించారు.

ఈ సమావేశం ఈ నెల 14 వ తేదీ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది.

ముఖ్యంగా అధికారులు 'బాడీ డోర్ వర్క్' ఎక్కువగా చేయాలని, పట్టణాభివృద్ధికి కృషి చేయాలని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

పురపాలక సంఘానికి వున్న లారీలు, బండ్లు నివేదికలో ఉదహరించిన మాదిరిగా లేవని, ప్రస్తుతం ఎవరిచేతనున్నవి, చేయవివి ఎన్నో స్పష్టంగా ఉదహరించక తప్పుడు సమాచారం యిచ్చారని సోదాహరణంగా వివరించారు. నగరంలో మంచినీటి బుకాయిలు అనాధర్మిజ్ కనెక్షన్లు చాలా వున్నాయనీ, కొందరు ½ హార్స్‌పవరీ మోటారు పంపులు పెట్టుకొని నీటిని అనధికారికంగా వాడుకుంటున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నీవరు మిల్లు వారు యిస్తానన్న 2½ లక్షల గ్యాలన్ల నీటిని గొట్టాలు అమర్చక పోవటంవల్ల ఆ చుట్టు ప్రక్కల ప్రాంతీయులకు యింకా అందటం లేదని తెలియజేయగా చైర్మన్ కలుగ జేసుకొని గొట్టాలు ఏర్పాటుకు సూచన్నెంటు ఇంజనీరు కోసం యిస్తాటి వరకు అవు చేసినట్లు చెప్తూ యాక సీనట ఆయన వర్మిషన్ వచ్చిన, రాక పోయిన అ పని వెంటనే ప్రారంభించి వచ్చే వేసవి కాలం నాటికైనా నీరు అందేటట్టు చూడాలని ఇంజనీరును ఆదేశించారు.

పురపాలక సంఘం ప్రభుత్వానికి రు. 21 లక్షల వరకు ఇకాయి పడివున్నదని, ఆలాగే ప్రభుత్వ విద్యా శాఖ నుండి శిక్షణ రూపాయల టిచింగ్ గ్రాంటు రావలసిన వున్నదని డా॥ రావు పేర్కొన్నారు. ఇంకా పరిపాలనా నివేదికలో ని విధ అంశాలను ఆయన ప్రస్తావించారు.

శ్రీ ద్వార వీరరాజు మున్సిపల్ గర్ల్స్ హైస్కూలును రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రారంభించేటట్లు చూడాలని సూచించారు.

శ్రీ వనం నాగేశ్వరరావు 107 సంవత్సరాలు నిండిన యీ పురపాలక సంఘం శతవార్షికోత్సవం జరపాలని, స్నానాల రేవులలో పెయింగ్‌లు నిర్మించాలని సూచించారు ఇంకా శ్రీ బూరా శ్రీరామయ్య ప్రభృతులు మాట్లాడారు

బోనస్ చట్టం పనితీరుపై త్వరలో కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

పార్లమెంటు బడ్జెట్ సమావేశం జరగడానికి ముందే, బోనస్ చట్టం పనితీరును సమీక్షించేందుకు ఉద్దేశించిన కమిటీని నియమిస్తారని తెలుస్తున్నది.

నేడిక్కడ కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖకు చెందిన సంప్రదింపుల కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ ఖాడిల్కార్ సూచన ప్రాయంగా పై విషయం తెల్పారు.

ప్రస్తుతం - కమిటీ ఏర్పాటు విషయమై వివిధ మంత్రిత్వశాఖల మధ్య సంప్రదింపులు సాగుతున్నాయి.

పారిశ్రామిక వివాదాల చట్టంలో సమగ్రమైన సూచనలు, సవరణలు చేర్చేందుకు కేంద్రం యోచిస్తున్నదని. తగి విషయమై కేంద్ర ట్రేడ్ యూనియన్ల అభిప్రాయాలకోసం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ ఖాడిల్కార్ తెలిపారు.

నిప్పురవ్వలు

ఈ ఎన్నికలలో పోటీచేస్తున్న పార్టీల గత చరిత్ర, మనం సాధించిన విజయాలు గమనించి, ఈ రెండు యుద్ధాలలో కూడా విజయం సాధించగల కాంగ్రెసేతర అభ్యర్థులకు వోట్లువేసి కాంగ్రెసుకు అఖండ విజయం సాధించాలని శ్రీ పత్రుద్దీన్ అలీ అహమ్మద్ అన్నారు

—గుంటూరు ఎన్నికల ప్రచార సభలో, ఆంధ్ర ఎత్తిక ఫిబ్రవరి 20

యుద్ధ విజయాలు మీ ఒక్క పార్టీనొత్తుకొని, ప్రచెప్పు పార్టీల గత చరిత్ర మీ వాగ్దానాలు అమలు చరిత్రను కూడా ప్రజలు చూస్తారు. అంతే కాదు అభ్యర్థుల గత చరిత్ర కూడా చూస్తారు.

"వోటరు" అభ్యర్థిని పరిగణనలోకి తీసుకోవాలా? లేక పార్టీ విధానాలను, కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకోవాలా?

—బెంగుళూరు సభలో శ్రీమతి ఇందిరాగాంధీ, ఆంధ్రపత్రిక, ఫిబ్రవరి 0

రెండూ లేవు-మీ నమ్మకం పరిణామంలోకి తీసుకోవాలి-మీ అభ్యర్థుల ధోరణ

"పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎవరి చేసే మంత్రులు పై చర్య"

— హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ప్రకటన.

ఇంటిదొంగలను యీశ్వరుడైనా పట్టగలడో! లేదో!

ప్రజలకు ముఖ్యంగా అవసరమైన చక్కెర, ఇంధనం, బొగ్గు వంటి వాటి ధరలను అదుపులో పెట్టడానికి రాష్ట్ర, జిల్లా తదితర స్థాయిల్లో తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో గల ఔచిత్యం పరిశీలించేందుకు భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది,

—లోక్‌సభ వార్త అంధ్రపత్రిక, ఫిబ్రవరి 20

ఎన్నికల సమయం కదా! పరిశీలన సంఘాల నియామకానికేం కొదువ? నూటికి నూడుపాళ్ళు పొరిత్యమే!

"ప్రస్తుతపుఎన్నికలలో అయినా వెంటనే దేశంలో భూసంస్కరణలను అమలు జరపడానికి తర్కాలు తీసుకోవడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీఅన్నారు.

—మైసూరు సభలో ప్రధాని, ఆంధ్రపత్రిక, ఫిబ్రవరి 20

ఆంధ్ర ప్రదేశ్‌లో ఎంతదూరానికి తగినంత భూమిలేదని తమ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారే హైదరాబాద్‌లో 20 వ తేదీన సెలవిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌లో యిక భూ సంస్కరణలకు అవసరం లేదనే కదా శ్రీ పి. వి. తాత్పర్యం. మరి దీనికి మీరేమంటారు?

భూసంస్కరణలు అమలు జరుపనిదే గ్రామీణ ప్రజలకు న్యాయం చేకూర్చలేమ"

—అదే సభలో శ్రీమతి ఇందిరాగాంధీ

ఈ మాట 24 ఏళ్ళ నుండి చెబుతూనే ఉన్నారు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది. అంగుళం కదలలేదు.

"మన ఆంధ్రప్రదేశ్‌ను తీసుకుంటూనే ఇక్కడ అది నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగాఉన్నా, మనంసాధించుకో గల్గింది వెనుకబడినతనం వినాదం. దాని విలువ పన్నూ వివాదం!"

—ఆంధ్ర పత్రిక సంపాదకీయం-ఫిబ్రవరి 20

కరడుగట్టిన మితవాద పత్రిక పైతం అంగీకరించే కఠోర సత్యం!

బలహీనవర్గాలపట్ల శత్రుదృష్టితోనే దేశ ప్రగతి.

—హుబ్లీసభలో ప్రధాని అంధ్రపత్రిక, ఫిబ్రవరి 19

బలహీనవర్గాలపై భూస్వామ్య పెత్తందారీవర్గాలు అంతులేని దౌర్జన్యకాండ సాగిస్తుంటే కాంగ్రెస్ మంత్రులు-చాలా శ్రద్ధ చూపించాడు! ఎల్లగా! భూస్వాములకు అండగా పోలీసులను పంపించి!

"రైతాంధ్ర పరిపాలనలో ప్రజలతో సంబంధం పెట్టుకోవాలి రాష్ట్రప్రభుత్వం కాబట్టి కేంద్రప్రభుత్వ విధానాలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలోకి రావాలని ప్రధాన మంత్రి చెప్పారు.

—అదే సభలో

మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో అవిచ్ఛిన్నంగా ఎదిరించింది మీ పార్టీయే కదా! దీనిని కేంద్రంలో

కమ్యూనిస్టుఅభ్యర్థులపరిచయాలు



శ్రీ చలసాని వెంకటరత్నం

విజయవాడ (తూర్పు) నియోజకవర్గం

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు విజయవాడ తూర్పు నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న శ్రీ చలసాని వెంకటరత్నం తేదీలు గత 30 సం॥రాల విజయవాడ పట్టణ రాజకీయ చరిత్రతో అతనిని పిలవగా పెనవేసుకుపోయింది.

సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన శ్రీ చలసాని 1942 లో 10 సం॥రాల వయస్సులోనే దాసంసంలో చేరారు. 1944 లో జరిగిన అఖిల భారత రైతు మహాసభలో వలంటీర్గా పనిచేశారు.

హైస్కూలు విద్యార్థిగా తమపుతూ రాత్రులు వయోజన పాఠశాలలో యువ విద్యార్థులకు సహాయ పడుతుండేవారు. యువజన సంఘ కార్యకలాపాలు అన్నింటిలోనూ పాల్గొంటూ అచిరకాలంలోనే మంచి కార్యకర్తగా గుర్తింపబడ్డారు.

కమ్యూనిస్టుపార్టీపై క్రూర నిర్బంధం కొనసాగి 4000 మంది కమ్యూనిస్టులను కాల్చి చంపబడిన 1948లో 16 సంవత్సరాల వయస్సుగల శ్రీ చలసాని అరెస్టుచేయబడి 3½ సంవత్సరాల కాలం కడలూరు, రాజమండ్రి, రాయవెల్లూరు జైళ్ళలో నిర్బంధింపబడ్డారు. కడలూరు జైలులో అధికారులు రాజకీయ ఖైదీలపై మెషిన్ గన్లతో కాల్పులు జరిపి నలుగురిని హత్యచేసిన 26 గురుకు గాయపరచినప్పుడూ మనో నిబ్బరాన్ని కోల్పోకుండా నిలిచి పోరాడారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష బూని అసువు అర్పించిన సందర్భంలో రేగిన ప్రజాందోళన తీవ్రతరమై ప్రభుత్వ యంత్రాంగమంతా స్థంభించినపుడు వందలాది యువకులకు నాయకత్వం వహించి పనిచేసి పోరాటాన్ని నడిపారు.

1952 నుండి 67 వరకు వివిధ దశలలో రాష్ట్ర యువజన సంఘ కార్యదర్శిగా, కోశాధికారిగా, ఉపాధ్యక్షులుగా అనే కార్యకర్తలు నిర్వహించారు.

1952 నుండి పట్టణ కమ్యూనిస్టు కమిటీలోనూ, కార్యదర్శి వర్గంలోనూ వుండి అనేక ప్రజాఉద్యమాలలో దృఢ దీక్షతో పనిచేసి, పేద ప్రజల అవసరాలు మూలను చూరగొన్నారు.

ముఖ్యంగా కృష్ణలంక, భవ్యకరావు పేట ప్రాంతాలలో పార్టీ నిర్మాణం, అభివృద్ధి, ప్రజాసమీకరణకు ఇవి కేంద్రాలు.

1962, 63 సంవత్సరాలలో 2 పార్టీ మున్సిపల్ కౌన్సిలర్గా గెలుపొందారు. మూడో తరపులతో పరమపదమపుతూ ప్రజల సమస్యలనే పట్టించుకొని అధికారుల అక్రమ వైఖరానికు వ్యతిరేకంగా సమయోచిత ప్రజ్ఞ ప్రదర్శించి కొన్ని లక్షలు కూడా గట్టి అధికారుల నిరంకుశ తత్వాలను అనేకసార్లు త్రిప్పికొట్టారు. మురికివాడల అభివృద్ధికి సహాయ పడక పోగా కొన్ని వేలకు నిర్మూలించడానికి కేంద్రమంత్రి శ్రీ కె. ఎల్. రావుగారు పదే పదే పూనుకున్నప్పుడు తీవ్రంగా ప్రతిఘటించి వీధులలోకి పీకి వేయకుండా కాపాడ గలిగారు. భాస్కర్ రావు పేటకు గణనీయమైన అభివృద్ధి చేయగల గలిగారు.

1966 లో గోవా విమోచన కొరకు సత్యాగ్రహంలో పాల్గొనడానికి విజయవాడ నుంచి పార్టీ పంపిన 61 మంది సత్యాగ్రహ దళానికి నాయకత్వం వహించారు.

1964 లో పార్టీ చీలినపుడు దృఢంగా నిలిచి నిచ్చిన కార్యకర్తల వెనుకొచ్చిన ప్రముఖులలో శ్రీ చలసాని ఒకరు.

కిష్టింగ్ అగ్నిప్రమాదాల కేసు, యింకా అనేక ఖైదీ కేసులో ఇరికించడానికి పార్టీ వ్యతిరేక శక్తులు సాగించిన ప్రయత్నాలన్నీ నిష్ఫలమై ప్రజా ఉద్యమంలో విస్తృతమైన యోధునిగా శ్రీ చలసాని వ్యక్తిత్వం రూపు దిద్దుకున్నది.

1970 లో రహస్యంగా జరిగిన మహాసభలలో కార్యదర్శి, సహాయ కార్యదర్శి బాధ్యతలు మరియు జిల్లా రైతు సంఘానికి అధ్యక్ష, కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా రైతు సంఘ అధ్యక్షులుగా అన్నకూలు సమితి సభ్యులుగాను తర్వాత సూర్యాపేట సమితి ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

1963 లో ఛిమిరెడ్డి వగైరా కొంత మంది, ఆడుదారీ యువజన సంఘం లాంటి అనేకసంఘాలను ఆయన అధ్యక్షులు భారత సోవియట్ సాంస్కృతిక సంఘ రాష్ట్రశాఖకు కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు. పేదవారికి ఇళ్ళ స్థలాలు వంటివి దేశవ్యాపితంగా జరిగిన ఆందోళనలో పాల్గొని అరెస్టు అయ్యారు.

కిళాబట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని విద్యార్థులు సాగించిన ఆందోళన సందర్భంగా ఎలుకు కోర్టు ఆవరణలో సత్యాగ్రహంచేసి కోర్టు మూసివుంచారు.

వంగన్న కుటుంబంలో జన్మించి న్యాయవాద వృత్తిలోవున్న శ్రీ భీమరాజు అదర్శ కమ్యూనిస్టు కార్యకర్తగా దళిత పీడితవర్గాల పేదల జీవితాన్ని అంకితం చేశారు.

శ్రీ కాకి చంద్రారెడ్డి

తుంగతుర్తి నియోజక వర్గం

నల్లగొండజిల్లా తుంగతుర్తి నియోజక వర్గం నుండి యింకా పెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కాకి చంద్రారెడ్డి గత పాతికేళ్ళుగా ఆ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు.

1954 లో పార్టీ చీలినపుడు దృఢంగా నిలిచి నిచ్చిన కార్యకర్తల వెనుకొచ్చిన ప్రముఖులలో శ్రీ చలసాని ఒకరు.

1946 లో కమ్యూనిస్టుపార్టీలో చేరారు. 1947లో మా 1950 లోనూ ఆ తర్వాత 1965 లోనూ మొత్తం 6 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. కమ్యూనిస్టు పార్టీలోనూ, తర్వాత 1964లో పార్టీ చీలిన తర్వాత మార్క్సిస్టుపార్టీలో జిల్లా, తాలూకా స్థాయిలో కార్యకర్తగా, సహాయ కార్యదర్శి బాధ్యతలు మరియు తాలూకా రైతు సంఘానికి అధ్యక్ష, కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం తాలూకా రైతు సంఘ అధ్యక్షులుగా అన్నకూలు సమితి సభ్యులుగాను తర్వాత సూర్యాపేట సమితి ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

1963 లో ఛిమిరెడ్డి వగైరా కొంత మంది దళితవర్గాల పేదల జీవితాన్ని అంకితం చేశారు.

శ్రీ కలిదిండి భీమరాజు

అత్తిలి నియోజకవర్గం

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కలిదిండి భీమరాజు విద్యావికుడైన యువకుడు.

మద్రాసు లయోలా కాలేజీలోనూ, సాగర్ విశ్వవిద్యాలయంలోనూ ఉన్నత విద్యాభ్యాసంచేసి యం. ఏ. యల్. యల్. బి. డిగ్రీలు పొందాడు.

1948 నుండి విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం వైపు ఆకర్షింపబడిన శ్రీ భీమరాజు 1956లో కమ్యూనిస్టుపార్టీ సభ్యులైనారు.

తమపు ఆటోవర్కర్సు యూనియన్ బ్యాంకుఎంప్లాయీస్ యూనియన్, పెలిగ్రాఫ్, ఇంజనీరింగ్ 3వ తరగతి లైన్ స్టాఫ్. నాల్గవ తరగతి ఉద్యోగుల సం

ఘం, ఆడుదారీ యువజన సంఘం లాంటి అనేకసంఘాలకు ఆయన అధ్యక్షులు భారత సోవియట్ సాంస్కృతిక సంఘ రాష్ట్రశాఖకు కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు. పేదవారికి ఇళ్ళ స్థలాలు వంటివి దేశవ్యాపితంగా జరిగిన ఆందోళనలో పాల్గొని అరెస్టు అయ్యారు.

కిళాబట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని విద్యార్థులు సాగించిన ఆందోళన సందర్భంగా ఎలుకు కోర్టు ఆవరణలో సత్యాగ్రహంచేసి కోర్టు మూసివుంచారు.

వంగన్న కుటుంబంలో జన్మించి న్యాయవాద వృత్తిలోవున్న శ్రీ భీమరాజు అదర్శ కమ్యూనిస్టు కార్యకర్తగా దళిత పీడితవర్గాల పేదల జీవితాన్ని అంకితం చేశారు.



శ్రీ పర్సరాజలింగయ్య

మేడారం నియోజకవర్గం

కరీంనగర్ జిల్లా మేడారం నియోజక వర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పర్సరాజలింగయ్య వయస్సు 32 సంవత్సరాలు.

1948 తెలంగాణా పోరాటసందర్భంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడిన కార్మికవర్గం బిడ్డలోవుట్టాడు. పి. యు. సి. సర్టిఫికెట్ పొందాక సింగరేణి బొగ్గుగనులలో టేలర్ మెన్గాచేరి. గోదావరిఖనిలో సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శిగా వ్యవహరిస్తూ కష్టజీవి, విశ్వాస్థి వరుడు అని పేరు తెచ్చుకున్నవ్యక్తి. తన ఉద్యోగ బాధ్యతలనుపైతంవక్కకు పెట్టికమ్యూనిస్టుపార్టీపిలుపుపైరంగంలో ముందడుగువేసే వ్యక్తి.

వినుకొండ నియోజక వర్గంలో విస్తృత ప్రచారం

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పి.వి. శివయ్య విజయానికై

వినుకొండ, ఫిబ్రవరి 20

వినుకొండ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుఅభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ పి. శివయ్య విజయానికై పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం జరుగుతున్నది.

పార్టీ కార్యకర్తలు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను కలుసుకొని పరిస్థితిని వివరిస్తున్నారు. వివిధ గ్రామాలలో బహిరంగ సభలు జరుగుతున్నాయి.

కొండ్రముట్ల, పద్దేగుంటు, మూగచింతలపాలెం, బొల్లాపల్లి గ్రామాలలో యిటీవల బహిరంగసభలు జరిగాయి. ఈ బహిరంగసభలలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పి. శివయ్య, శ్రీ గంగినేని వెంకటేశ్వర్లు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. శివప్రసాద్, శ్రీ వి. హనుమయ్యలు పాల్గొన్నారు.

అగ్ని గుండాల రాగి గనులవద్ద కార్మికులు గురవుతున్న యిబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనగించనందుకు వీరు తీవ్రంగా విమర్శించారు. దాదాపు 5, 6 మైళ్ళు ప్రతిరోజు నడుస్తున్న కార్మికులకు కనీస పొట్టకూడు లేకున్నారు.

ఫిబ్రవరి 16, 17 తేదీలలో ఉప్పలపాడు, గుర్రప్పనాయుడుపాలెం, నూరెండ్ల, అప్పాపురం, కంభంపాడు మొదలగు పల్లెలలో బహిరంగ సభలు జరిగాయి. ఈ బహిరంగ సభలలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ బొడ్డు కృపారావు, శ్రీ వి. హనుమయ్యలు పాల్గొన్నారు. పేదల పెన్నిధియైన శ్రీ శివయ్యగారిని గెలిపించవలసిందిగా వీరు విజ్ఞప్తిచేశారు.

కేశోరాం సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళనకు తోడ్పాటు

మాదర్ల, ఫిబ్రవరి 21

కరీంనగర్ జిల్లా జనంపల్లిలో జిల్లా యాజమాన్యాన సమీపపడుతున్న కేశోరాం సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల విషయంలో మేనేజిమెంటు అవలంబిస్తున్న మొండి వైఖరిని ఇండిస్తూ, వారి కోర్కెలను వెంటనే పరిష్కరించాలని మాదర్ల సిమెంటు ఫ్యాక్టరీలో సి. ఐ. టి. యు. సి. అనుబంధ సంస్థ అయిన రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ తరపున యూనియన్ కార్యదర్శి శ్రీ బొంపలపాటి సుబ్బారావు ఒక ప్రకటనలో కోరారు.

డిమాండ్ల సాధనకై కార్మిక నాయకులు చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షను బలపరుస్తూ లేఖను శాఖవారు వెంటనే యీ సమస్యను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవలసిందిగాను, ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవలసిందిగాను ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం కళాశాల విద్యార్థి ఎన్నికలు

ఖమ్మం, ఫిబ్రవరి 21

ఖమ్మం కళాశాల విద్యార్థి ఎన్నికలు యీ నెల 19 వ తేదీన జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ యం. డి. ముకుందర్డ్డీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ వినోదాబాయి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ జానకిరామయ్య, జనరల్ కెప్టెన్గా శ్రీ పి. నర్సయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీ కె. వెంకయ్య, అథ్లెటిక్ కార్యదర్శిగా శ్రీ వి. విజయభాస్కరరావు, కామర్సు కార్యదర్శిగా శ్రీ గెల్లా సుధాకరరావు అధ్యక్షత ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. పరిక్షలు తెలిసిన వెంటనే విద్యార్థులు గొప్ప ఉత్సాహం జరిపారు.

కలగాపులగపు మహారాష్ట్ర కాంగ్రెస్

బొంబాయి, ఫిబ్రవరి 21

మహారాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థ స్వరూపాలు కలగాపులగంగా ఉన్నాయి. అందులో నిండికేట్ ఎక్కడుందో, ఇండికేట్ ఎక్కడుందో తమగొనడమే మహాకష్టమని కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీ భూపేష్ గుప్తా తమ తికావిలేకం అనమావేశంలో అన్నారు. బొంబాయి అర్బనిస్టిం యూనియన్ వ్యతికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

దక్కోర పరిక్షకు చెందిన గుత్త పెట్టుబడిదారులపై మహారాష్ట్ర కాంగ్రెస్ ఇంకా ఆధారపడి వున్నదని ఈ రాష్ట్రంలో కూడామిగతాలాష్ట్రాల్లో లాగే వామపక్షశక్తులను పటిష్టం చేసేందుకు తమ పార్టీ గట్టి కృషి చేస్తుందని శ్రీ భూపేష్ చెప్పారు

మహారాష్ట్రలో కాంగ్రెస్సు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఐక్యం కాలేక పోయాయి అయా అన్నారు.

మొత్తం 210 మంది తొలగింపు

కాంగ్రెస్ నుండి

హైదరాబాదు, ఫిబ్రవరి 21

ఈ ఎన్నికలలో కాంగ్రెస్కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని పేర్కొంటూ రాష్ట్రంలో ఎ. ఐ. సి. సి. పార్టీనుండి తొలగించినవారి సంఖ్య నేడు 210 మందికి పెరిగింది. నేడు మరో 15 మందిని పార్టీ నుండి తొలగిస్తూ ఎ. ఐ. సి. సి. కార్యాలయం ప్రకటించింది.

దీనితో తొలగించినవారి సంఖ్య 210 కి పెరిగింది. నేడు విడుదలచేసిన జాబితాలో 7 గురు నెల్లూరుకు, నలుగురు నల్గొండకు, మరొక నలుగురు విజయవాడ పట్టణానికి చెందినవారు.

జిలా యువజన కాంగ్రెసు కార్యదర్శి పదవికి రాజీనామా

గుంటకల్లు, ఫిబ్రవరి 21

గుంటకల్లు పట్టణ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పదవికి, అనంతపురం జిల్లా యువజన కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి పదవికి శ్రీ కె. వీరన్న రాజీనామా ఇచ్చారు.

పోలీసుశాఖ అసమర్థతకు మచ్చుతునక!

కల్పితరిపోర్టు ఆధారంగా అమాయకులపై దౌష్ట్యం

శాయంపేటలో హత్య చేయబడినట్లు చెప్పబడిన వ్యక్తి తిరిగి ప్రత్యక్షమైన విచిత్ర సంఘటన

(విశాలాంధ్ర విలేకరి)

వరంగల్, ఫిబ్రవరి 21

వరంగల్ జిల్లా శాయంపేట గ్రామ పౌరి చేరలో ఈ నెల 11 వ తేదీ అర్ధరాత్రి హత్య గావింపబడినట్లు అనుమానింపబడిన వ్యక్తి 5 రోజుల తరువాత భాజీ పేటఉప్పు దర్గా ప్రాంతంలో దొరికాడు.

అయితే ఈ విషయంలో ఏ లాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా కల్పిత రిపోర్టుల ఆధారంగా అనేక మంది అమాయకులను "మీరు హంతకులు". "ఆ వ్యక్తి శవాన్ని ఎక్కడ పేశారు." "మీ ప్రాణాలు దక్కవు" మొదలగు బెదిరింపులతో పోలీసు అధికారులు చిత్రహింసలకు గురిచేశారని తెలుస్తున్నది.

హత్య గావింపబడినట్లు చెప్పబడిన యీ వ్యక్తి వరంగల్ తాలూకా శాయంపేట గ్రామ నివాసి శ్రీ కె. మల్లయ్య - రజకుడు. అంజాహి మిల్లుకార్మికుడు. ఈ నెల 11 వ తేదీన వరంగల్లో సినిమాచూసి యింటికి వెళుతూ, తన గ్రామ పరిధిలను అనుకొని యున్న శ్రీ టి. పుడు జిల్లా తంగా పు చెరువు (వక్కనుండి గల రోడ్డు సమీపంలో తన సైకిల్ను (తాళం తానే స్వయంగా వేసి) చెట్టుకు వేదుపేశారు వదిలేసి అదృశ్యమైనారు.

ఫిబ్రవరి 11 వ తేదీ అంజాహి కార్మికుడు ఇకు పేశారాలు యిచ్చిన మరుసటి రోజువేది గమనార్హం. ఇరువు మిల్లు కార్మికులను సమ్మెలుగా చేస్తూనే నెలవారీ చిట్టీలు నిర్వహించుచున్నాడు. తెల్లవారితే అనగా 12 వ తేదీ తాను కార్మికులకు సంబంధించిన ఒక చిట్టీని పాట పెట్టాల్సి యున్నది.

మామూలుగా చిట్టీలో సభ్యులైనవారు పాట పాడేందుకు శాయంపేటకు వెళ్ళగా మల్లయ్య కనిపించకపోయేసరికి అతనివద్ద డబ్బును కొట్టేసి ఎవరో హత్యచేసి వుంటారనే పుకార్లు గ్రామంలో వ్యాపించాయి

ఇది యిలా వుండగా శాయంపేట గ్రామ సర్పంచ్ శ్రీ నలుబాను రామయ్య, మల్లయ్య భార్య (తమ్మెగ్రామ ఉపసర్పంచ్) తదితరులంతా యీ పుకార్లు, నిరాధారం అనే ఆధారంగా మల్లయ్యను చిట్టీలో సభ్యులైన అంజాహి మిల్లు కార్మికులలో ఎవరో హత్య చేసి వుంటారని పోలీసులకు తప్పుడు రిపోర్టు లిచ్చారు.

ఈ నిరాధారమైన రిపోర్టులను ఆధారం చేసుకొని మడికొండ పోలీసువారు ప్రధానంగా పోలీసు సెర్చర్ ఆఫీసర్ శ్రీ దామోదర్ రెడ్డి ఈ కేసు విషయంలో నిర్విధమైన ప్రాథమిక దర్యాప్తు చేయకుండా అంజాహి మిల్లు కార్మికులగు శ్రీయుతులు కుడికాల నిష్టయ్య వి. నరేష్ మొదలగు 8 మంది నిన్న ఫిబ్రవరి 12 వ తేదీ పిలిచి, సాయంత్రం గం. 7.30 నుండిమరుసటి రోజు సాయంత్రం 4 గంటలవరకు మడికొండ స్టేషన్లో నిర్బంధించి, నానాయాతనాలాడాడు. మల్లయ్య శవం దొరకకపోతే, "మీ ప్రాణాలు దక్కవు" అంటూ బెదిరించినట్లు తెలుస్తున్నది.

అంతేకాకుండా కార్మికులను హింసపెడుతూ అవహేళనగా "మీరు (అంజాహి మిల్లు కార్మికులు) దొంగలు, హంతకులు మీరిచ్చిన సమాచారం" అని నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అతిదారుణంగా ప్రవర్తించాడని చెప్పబడుతున్నది.

సర్పంచ్ వలుపదాను రామయ్య చిట్టీలో వున్న 78 మందిలో కేవలం అంజాహి మిల్లుకు సంబంధించిన 8 మందికైన రిపోర్టు ఇచ్చాడు.

హత్య చేయబడ్డాడని చెప్పబడుతున్న మల్లయ్య ఫిబ్రవరి 16 వ తేదీ మధ్యాహ్నం తిరిగి గ్రామంలో ప్రత్యక్షమవటంతో తప్పుడు రిపోర్టు లిచ్చిన వలుపదాను రామయ్యలు మరియు ఈ నిరాధార రిపోర్టుల ఆధారంగా అమాయకులైన అంజాహి మిల్లు కార్మికులను కింపబడిన, పోలీసు, వారి పరిస్థితి కుడికలోపడ్డ ఎలుక దందంగా తయారైంది.

పోలీసుశాఖ అసమర్థతకు మచ్చుతునక

ఈ కేసు జరిగిన తీరును జాగ్రత్తగా పరిశీలిస్తే పోలీసువారు జిల్లాలోని అమాయక ప్రజానీకాన్ని తప్పుడు రిపోర్టుల ఆధారంగా ఎలాంటి దర్యాప్తు చేయకుండా ఎంత మందిని ఎన్నెన్ని నిర్బంధాలకు, దౌర్జన్యాలకు గురిచేస్తున్నారో అర్థమౌతుంది.

ఇది ఎప్పటికైనా పోలీసులకు నిజాయితీ, సమర్థత శంకించే రీతిలో సాగిన ఈ కేసు విషయంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, దాన్యులపై కఠినంగా దర్యాప్తులు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నా సవరంగా హత్యలు జరిగినట్లోట వరంగల్లు బహిరంగంగా తిరుగుతూయుండే రోజులు, వారాల తరబడి ఛుమ్మగైకొనబంలో నివసిస్తున్న పోలీసులారా, ఈ విషయంలో ఇంత తొందరగా ఎందుకు చర్యలు తీసుకొనుటకు సమకట్టిందో యీ పనిని చెప్పకు చెప్పుచున్నది.

బూ కామందుల బంటు

— కిరీటి

బూ కామందుల బంటూ •
బూర్జువాల తొత్తూ ! !
ప్రజల వోటు అడగొచ్చే
హజమేదది కొడకో
మొగమేదది కొడకా.
ఎనకబడ్డ పేదోళ్ళకి
ఏటేటో సేత్తామని
మాట యిచ్చి యేం జేస్తివో
మరిసిపోతివా కొడకా ॥బూ కామందుల బంటూ॥
బంజరు నీదేనన్నవు
పడావు నీదేనన్నవు
సాగుచేసినంక పంట
సావుకార్ది బొమ్మన్నవు ॥బూ కామందుల బంటూ॥
వోటమాట వత్తె సాలు
లాటీ సూపించినావు
వోటు కాడి కొచ్చెరల్కి
మూటసూప వత్తన్నవు ॥బూ కామందుల బంటూ॥
గాసానికి లోటులేదు
రాసనుపెట్టే నన్నవు
కూలోనిలబడి అడిగితె
పోలీసుల తోలినావు ॥బూకామందుల బంటూ॥
దొరబిడ్డడు ఆదోరిని
చెరిచాడని పైవోరికి
చెప్పుకున్న పాపానికి
జేల్లో నూకించినావు ॥బూకామందుల బంటూ॥
అలగోళ్ళను కొట్టకుంటె
అగిసెట్టి కాల్చకుంటె
ముద్దుసేసి సమాయని మీ
పెద్దిరెడ్డి అనలేదా ? ॥బూకామందుల బంటూ॥

ఢాకాలో అమరవీరులకు శ్రద్ధాంజలి

ఢాకా, ఫిబ్రవరి 21

1952 భాషా ఉద్యమం సందర్భంగా ప్రాణార్పించిన అమరవీరులకు వెలిక్కడ శ్రద్ధాంజలి పుటించారు.

శ్రద్ధాంజలి ఘటించేందుకు పేలాది పుష్పములు, శ్రీలు, పిల్లలు ఢాకాలోని షహీద్ మీనార్ వద్దకు వచ్చారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈరోజు జరుపు ప్రకటించింది. అన్నిబోట్ల జాతీయ పతాకాలు అవనతం చేశారు.

బంగ్లా ప్రధాని ముజిబ్తోపాటు పెక్కుమంది ప్రముఖులు, వివిధ ప్రేడ్యూయిన్ నాయకులు షహీద్ మినార్ వద్ద పూలమాలలుంచారు.

రైతులకు శిస్తు రిమిషన్ ప్రకటించాలి

తూర్పుగోదావరిజిల్లా రైతు సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

మున్మడివరం, ఫిబ్రవరి 21

దేవాలయ ధర్మదాయ సంస్థలకు చెందిన భూములకు గత మూడు సంవత్సరాలుగా వరుసగా వరదలు పోయినందున శిస్తులు రిమిషన్ మంజూరు చేయాలని తూర్పుగోదావరిజిల్లా రైతు సంఘం చేసిన ఆందోళన వలితంగా సమస్యను వివరంగా పరిశీలన చేయుటకు అంత వరకు ఏ రైతుకు భూములుండి జీతాలూ పేడతో తొంగింతరావని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు శనివారంనాడు టెలిగ్రామ్ తిరుగుతూ తిరుగు జారీచేసి యున్నారు. కాని సమస్య ఎంత వరకు పరిష్కారం చేయుటకో తెలియదు. ఏమిటలకు ముందుగానే యీ మంత్రివర్గం రద్దు కాకుండిగనే యీ సమస్యను పరిశీలన చేయుట ముగింది న్యాయమైన పద్ధతిలో రైతులకు శిస్తు రిమిషన్లు ప్రకటించాలని, కోర్టులలో కొనసాగుతున్న కేసులను ఎత్తివేయించుటకుఎందోమెంటు డిపార్టుమెంటును ఆదేశించాలని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ నుండి జనపనార ఎగుమతులకై అధిక వేగన్లు

కలకత్తా, ఫిబ్రవరి 21

గత సంవత్సరాంతంలో సెప్టెంబరు నెల అగాయతు డిసెంబరు వరకు జనపనార ఎగుమతుల నిమిత్తం ఆగ్నేయ రైల్వేలోని పార్వతీపురం, బొబ్బిలి స్టేషన్లకు సరుగా 404 వేగన్లు 297 వేగన్లు సరఫరా చేయబడినాయి. 1970 సంవత్సరాంతంలో పార్వతీపురం 241, బొబ్బిలి స్టేషనుకు 224 వేగన్లు మాత్రమే సరఫరా చేయబడినాయి. జనపనార ఎగుమతి స్టేషన్లయిన పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, పొందూరు, శ్రీకాకుళంరోడ్, పాలూరు, బొంకినపల్లి స్టేషన్లకు 1971 సంవత్సరం చివరి నాలుగు నెలల కాలంలో మొత్తం 2,162 వాగన్లు సరఫరా చేయబడినాయి. 1970 లో ఇదే కాలంలో 1,066 వేగన్లు మాత్రమే సరఫరా చేయబడినాయి.

జనపనార ఎగుమతుల నిమిత్తం యీ విధంగా వేగన్ల సరఫరా సంఖ్య రెట్టింపుకు పెరిగింది.

జీవిత భీమా అధికారుల ఆందోళన

మచిలీపట్నం, ఫిబ్రవరి 21

బొంబాయిలోని ఆలిండియా యూనైటెడ్ కమిటీ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిపార్టుమెంటు ఆదేశానుసారం దేశవ్యాపితంగా 4 వేలమంది ఎల్. ఐ. సి. (జీవితభీమా) అధికారులు ఈనెల 18 నుండి ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

ఎల్. ఐ. సి. యూనియన్ నూటికి నలుగురు చొప్పున వున్న యాన్యువరీ ఎగ్జామినేషన్ వ్యాపైన అధికారులకు హెచ్చుతీరం, మిగిలిన అధికారులకు తక్కువవ్యవధితో చూస్తున్నందువల్ల, అధికార సంఘంతో కడుపుతప్పం సిబ్బందికాంపెన్సేటరీ అలవెన్సు గురించి ఎదురున్న ఉద్యమాలను యింతవరకు అమలు జరపకపోవడం వల్లనూ యీ ఆందోళన జరుగుతున్నట్లు మచిలీపట్నం డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎ. వి. రావు కర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

తేదీలు

గురువారం ఫిబ్రవరి 24

శక 1893 ☆ ఫాల్గుణ 5

విజయవాడ

357.1 మీ. [840 కిలోసైకిళ్లు]

ఉదయం: 5.55 వందేమాతరం, సుప్రభాతం; ప్రసార విశేషాలు; 6.02 అం. వా; 6.04 భక్తిరంజని - గణేశస్తుతి, హిందీ భజనలు; 6.40 సూక్తిముక్తావళి; 6.40 పొలం పనులు; 6.55 దేశభక్తి గీతాలు; 7.02 అం. వా; 7.04 కార్యక్రమ విశేషాలు; 7.05 తె. వా; 7.15 సంగీత శిక్షణ (పిల్లలకు); 7.30 సంస్కృత పాఠం; 7.45 సుబ్బలక్ష్మి సంగీతం; 8.00 హిం. వా; 8.10 అం. వా; 8.20 క్లారినెట్; 9.00 హిం. వా; 9.02 అం. వా; 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్రతరంగిణి; 12.00 లక్ష్మీకంఠర్. నిర్మలాదేవి; 12.30 తె. వా; 12.40 కార్మికుల కార్యక్రమము; 1.10 ఎవిడిఎంటలు; 1.20 చిత్రతరంగిణి; 1.30 క్లారినెట్; 1.50 వాతావరణమార్పు; 2.00 అం. వా; 2.10 యం. ఎల్. వసంతకుమారి; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హైదరాబాద్ వలె; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా; 6.15 గ్రామలక్ష్మి; 6.25 వ్యవసాయదారులకు; 6.30 నవరస్ ఉర్దూలో కార్యక్రమం; 6.45 చిత్రతరంగిణి; 6.02 అం. వా; 7.04 కార్యక్రమ విశేషాలు; 7.05 తె. వా; 7.15 వందేమాతరం 7.15 యువభారతి; 8.15 పూర్వదేశీ; 8.30 లలిత సంగీతం; 8.45 హిం. వా; 9.00 అం. వా; 9.15 ఆంగ్లమున; 9.30 హై. వలె; 10.30 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4మీ [740 కిలోసైకిళ్లు]

ఉదయం: 6.00 వందేమాతరం, 6.02 అం. వా; 6.04 మంగళధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 6.45 గానసుధ; 7.02. అం. వా; 7.04 కార్యక్రమవివరణ; 7.05 తె. వా; 7.15 సంగీత శిక్షణ; 7.30 సంస్కృత పాఠం; 7.45 లలిత సంగీతం; 8.00 హిం. వా; 8.10 అం. వా; 8.20 వి. వలె 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.05 చిత్రతీమ; 12.20 హిందీ పాఠము; 12.30 తె. వా; 12.40 కొన్నిపాల కార్యక్రమం; 1.10 వాద్యగోష్ఠి; 1.30 గానసుధ; 1.50 వాతావరణ మార్పు; 2.00 అం. వా 2.10 చిత్రతీమ; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం:

వామపక్షశక్తుల ఐక్యతకై బంగ్లాకమ్యూనిస్టుపార్టీకృషి

కార్యదర్శి అబ్దుల్ బాసార్ ప్రకటన

ఢాకా, ఫిబ్రవరి 22

బంగ్లాదేశ్‌లో వామపక్షపార్టీల ఐక్యత కొరకు బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ కృషి ప్రారంభించిందని ఆ పార్టీ కార్యదర్శి అబ్దుల్ బసార్ నిన్న ఇక్కడి అన్నారు.

పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఇక్కడ ప్రారంభిస్తూ దేశంలో పోషకవిధానాన్ని స్థాపించేందుకు ప్రజాతాంత్రిక తదుపరి పార్టీ సంస్థలతో కూడిన లోక్యాలుబిస్తుందని తెలియచేశారు.

ప్రతిపక్షం కోసం ప్రతిపక్షంగా తమపార్టీ వుండదని, కమ్యూనిస్టుపార్టీ నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం వుంటుందని అన్నారు.

తప్పుడు వార్తలపై సమద్ ఖండన

బంగ్లాదేశ్ పాకిస్తాన్ ప్రతినిధులు యూ జాకార్తాలో ఆకార్తాలో సమావేశ పుతరవి వచ్చిన వార్తలను బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుస్ సమద్ ఆజాద్ నిన్న ఖండించారు.

అటువంటి తర్కంలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ ప్రతినిధి ఎవ్వరు జకార్తా వెళ్ళలేదని సమద్ అన్నారు

ఇటువంటి సమావేశాన్ని ఇండోనేషియా విదేశాంగ మంత్రి అదంమాలిక్ ఏర్పాటు చేసినట్లు జకార్తా నుండి అందిన వార్తలు తెలిపాయి

బంగ్లాదేశ్ గుర్తింపుకు టర్కీ షరతు

బంగ్లాదేశ్ నుండి భారత్ సైన్యాలను మార్చి 21వ తేదీలోపల ఉపసంహరించుకోవటం జరుగుతుందనే నిర్ణయం అమలు జరిగితే బంగ్లాదేశ్‌ను గుర్తించే విషయాన్ని టర్కీ పరిశీలిస్తుందని విదేశాంగ మంత్రి కిలిచ్ అర్సాలన్ అంకారాలో ప్రకటించారు.

సోషలిస్టు పద్ధతుల్లో బంగ్లా ఆర్థిక వ్యవస్థ

ముజిబుర్ ఉద్ఘాటన

ఢాకా, ఫిబ్రవరి 20

బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పోషకవిధానాల్లో రూపొందించబడినందున అందువల్లనే దేశంలో పెట్టుబడిదారీవర్గం ఉన్నప్పటికీ మరియు సమస్యే లేదని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ నేడు యిక్కడ ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో అన్నారు.

బంగ్లాదేశ్‌లో ప్రజలకోసం సమాజాన్ని ఏర్పరిచంగా నిర్మించే అవసరతను, ప్రాధాన్యతను ఆయన నొక్కి చెప్పారు.

బంగ్లాదేశ్‌ను శక్తివంతమైన దేశంగా రూపొందించడానికి నిరంతరం కృషి చేయాలని తిరుచాతి నొక్కి చెప్పారు. ఢాకాలోని కంటోన్మెంట్ వద్ద జరిగిన సభలో ముజిబ్ ప్రసంగించారు.

రెల్వే అధికారి ఘెరావ్

ఖర్గపూర్ వర్క్ షాపులో

ఖరగపూర్, ఫిబ్రవరి 21

ఖరగపూర్ వర్క్ షాపు ఎదిరిలకు వచ్చిన రెల్వేబోర్డు సభ్యులు శ్రీ హెచ్. ఎం చక్రవర్తిని ఈ నెల 16వ తేదీన కార్మికులు ఘెరావ్ చేశారు

1970లో విడుదలైన సర్క్యులర్‌ను రద్దుచేయాలని కొందరు వారు డిమాండ్ చేశారు

వర్క్‌షాప్ యూనియన్ శాంతి కార్యవర్గం, యూనియన్ కోశాధికారి శ్రీ ఎస్. కె. చక్రవర్తి ప్రభృతులు యీ సమస్యపై రైల్వే అధికారులతో చర్చించారు.

కార్మికులకు అనుకూలంగా రెండు నెలల్లో నిర్ణయం చేయాలని రైల్వేబోర్డుకు నిపారసు చేస్తారని రైల్వే అడ్మినిస్ట్రేషన్ తరపున చర్చల్లో పాల్గొన్న చీఫ్ మెకానికల్ ఇంజనీరు హామీ యిచ్చారు.

ఈ సమస్య పరిష్కారానికి లోగడ జనరల్ మేనేజర్‌తో చర్చలు జరిపినప్పుడు హామీ యిచ్చారు. కాని యింతవరకూ అది కార్యరూపం ధరించలేదు

భుట్టోతో చర్చలకు భారత్ సంసిద్ధత

శ్రీ థార్ ప్రకటన

పారిస్, ఫిబ్రవరి 21

పాక్ అధ్యక్షుడు భుట్టోతో ఎలాంటి ముందు షరతులులేకుండా అన్నిసమస్యలపై చర్చలు జరపటానికి భారత్ దేశం సిద్ధంగా ఉన్నదని భారత్ విదేశాంగ వ్యవహార విస్తరణ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. సింగ్ థార్ నేడిక్కడ తెలియజేశారు.

అయితే బంగ్లాదేశ్ సమస్యను చర్చించాలని భుట్టో తావించినట్లయితే, ఆ విషయంపై బంగ్లాదేశ్ ప్రజల ప్రతినిధులతోనే అయినచర్చలు జరపవలసివున్నదని స్పష్టీకరించారు.

ఫిబ్రవరి 18వ తేదీన ఇక్కడికి వచ్చిన శ్రీ థార్ రేపు మాస్కో వెళ్ళనున్నారు.

ఇక్కడి పాకిస్తాన్ సమ్మెయత్నం విఫలమైనదని భారతదేశం వాంఛిస్తున్నదని ఆయన తెలియజేశారు.

పదవీ విరమణకు చాంకైషేక్ సంసిద్ధత

తైపే, ఫిబ్రవరి 21

అధికారంనుండి వైదొలగాలనే అధ్యక్షుడి యాన్ని తైవాన్ అధ్యక్షులు చాంగ్కైషేక్ నిన్న ప్రకటించారు.

గత 20 సంవత్సరాలుగా అధ్యక్షునిగా వుంటున్న చాంగ్కైషేక్ మొదటి జాతీయ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ "అధికారంలో వుండాలని భావిస్తున్నప్పటికీ, ఇటీవల వచ్చిన పరిణామాల్ని కొత్త వ్యక్తిని అధ్యక్షునిగా ఎన్నుకోవలసిందిగా కోరుతున్నాను" అని అన్నారు,

అయితే జాతీయ అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు చాంగ్కైషేక్ అభ్యర్థనను తిరస్కరించి, అధికారంలో కొనసాగవలసిందిగా విజ్ఞప్తి చేశారని ఎ. పి. వార్తా సంస్థ తెలియపరుస్తుంది.

లెనిన్ రోడ్‌పై పెట్రోల్ టాంకర్ బోల్తా

విజయవాడ ఫిబ్రవరి 21

విజయవాడ లెనిన్ రోడ్‌పై కృష్ణలంక వద్ద నేడు ఆర్. టి. సి. బస్సు, పెట్రోల్ టాంకర్ ఢీకొనగా పెట్రోల్ టాంకర్ రోడ్డు డౌన్‌లో గుడిపెంట ప్రక్కన బోల్తా పడింది

పెట్రోల్ టాంకర్ డ్రైవర్‌కు కొద్ది పాటి గాయాలు తగిలాయి. అతనిని ఆస్పత్రిలో చేర్చారు.

ఆర్. టి. సి. బస్సు హెడ్‌లైట్ పూర్తిగా ముక్కలుగాగి దెబ్బతిన్నాయి బోల్తాపడిన టాంకరుండి కారిపోతున్న పెట్రోల్ గుడి పెంలోని పేదప్రజానీకం పరిసరాలలో పట్టి రెండు పెద్ద డ్రమ్ములలో నింపుతున్నారు.

ఆర్. టి. సి. బస్సు డ్రైవరుకూడా, ఇతరులకు గాయాలు తగలలేదు

కాసిగిన్ జన్మదినోత్సవం

శ్రీమతి గాంధీ అభినందనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

సోవియట్ యూనియన్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ జన్మదినోత్సవం సందర్భంగా భారత ప్రధాని శ్రీమతి గాంధీ నేడు సందేశం పంపారు.

శాంతి, స్వాతంత్ర్య సూత్రాల ప్రాతిపదికపై ఏర్పడిన మన ఉభయదేశాల మైత్రీ, సహకార సంబంధాలు మరింత పటిష్టపరుచుకున్న ఆకాంక్షను అమెతిలు అభినందన సందేశంలో వ్యక్తం చేశారు.

బస్సు ప్రమాదంలో ముగురు బాలికల మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

గారాన్ సమీపాన జరిగిన బస్సు ప్రమాదంలో ఢిల్లీ వాసులైన చెందిన ముగురు బాలికలు మరణించారని ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది. పాఠశాల విద్యార్థినులు విహార యాత్ర నుండి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

విద్యార్థినులను తీసుకవెళుతున్న బస్సు ముందువెళుతున్న మరో బస్సును ఓవర్‌టేక్ చేయబోయినప్పుడు ప్రమాదం జరిగింది.

గాయపడిన 22 మంది విద్యార్థినులను ఆస్పత్రిలో చేర్చగా వీరిలో కనీసం ఎనిమిది ప్రమాదకరంగా వుందని తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో ఎన్నికల వాయిదా అవసరంలేదు

—శ్రీ సేన్‌వర్మ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

రాజస్థాన్‌లో ఎన్నికలు వాయిదా వేయవలసిన అవసరం వుందని ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ సేన్‌వర్మ నేడిక్కడ పత్రికాసమావేశంలో అన్నారు.

గత కొద్దిరోజుల నుంచి రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్న విషయం పాఠకులకు తెలిసింది

ఎన్నికలు వాయిదా వేయాలంటూ ఇంతవరకు తమకు తెలియజేస్తూ ప్రతిపాదన అందలేదని అయితే రాష్ట్ర ఎన్నికల అధికారితో ఉద్యోగుల సమ్మె పరిస్థితిపై జరిపినచర్చలు తర్వాత జరుపుతున్నారు అయిన అన్నారు.

మాజీసైనికుల సాయంతో ఎన్నికలు

రాజస్థాన్‌లో ఎన్నికలు నిర్వహించడానికి ఎదిగి పరిపాలన చేసిన సైనికులను వినియోగించుకోవాలని రాష్ట్ర గవర్నర్ ప్రతిపాదన చేశారని ఆయన అన్నారు.

పీపుల్స్ పార్టీ కార్యాలయాలపై పోలీసుల దాడి

పెషావర్, మరో రెండు పట్టణాలపై

రావల్పిండి ఫిబ్రవరి 22

సమ్మె చేస్తున్న వాయువ్య ప్రాంత పోలీసులు పీపుల్స్ పార్టీ కార్యాలయముపై నిన్న పెషావర్, మరో రెండు పట్టణాలలో దాడి చేశారని విశ్వసనీయ వర్గాలు తెల్పుతున్నాయి.

పోలీసుల సమ్మెపై వార్తలు పేర్కొనటం, ప్రచురించటంపై వాయువ్య సరిహద్దు ప్రభుత్వం నిషేధాన్ని విధించింది.

సమ్మె చేస్తున్న పోలీసులు గవర్నరు గృహంవద్ద పెద్ద నిరసన ప్రదర్శన జరిపారు.



రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీచేస్తున్న వివిధ రాజకీయ పార్టీల, ఇండిపెండెంట్ల ఎన్నికల గుర్తులు

మెదక్ జిల్లాలో పోటీ సరళి

(1వ పేజీ తరువాయి)

యింది. మెజారిటీ స్థానాలు వేర్పాటు వాదులకు లేకపోయింది. సమైక్యతా కాంగ్రెస్‌నాయకులకు కనబడింపుగా వుండగా పదవులకోసం ఆశపడి తమకు ద్రోహం చేస్తారన్న భావం మాజీ నజాసమితి అభ్యర్థులపట్ల ప్రజల్లో వ్యాపించి వుంది

అయినప్పటికీ సుసంపటితమైన వామపక్ష పార్టీ జిల్లాలోని పెక్కు నియోజక వర్గాల్లో బలంగా లేకపోవడంవల్ల మెజారిటీ నియోజకవర్గాల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు ఇండిపెండెంట్ కాంగ్రెస్‌వాదులకు మధ్యనే పోటీ జరుగుతోంది.

కమ్యూనిస్టుపార్టీ తనకు బలమైన నర్సాపూర్, సంగారెడ్డి నియోజకవర్గాల్లో పోటీ చేస్తూ సిద్దిపేటలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీ రాజమల్లయ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తోంది.

జిల్లాలోని 10 స్థానాలకు 33 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం స్థానాలకు, కమ్యూనిస్టుపార్టీ 2 జనసంఘం 1, ముస్లింలీగ్ మైనారిటీస్ లేబర్ పార్టీ, సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి 5 స్థానాలకు పోటీ చేస్తున్నాయి మొత్తం 15 మంది ఇండిపెండెంట్లు రంగంలో వున్నారు.

1967 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 8 స్థానాలు గెలుచుకుంది మిగతా రెండు నియోజకవర్గాల్లోను గెలుపొందిన ఇండిపెండెంట్లు కాంగ్రెస్‌లో కాంగ్రెస్‌లో ప్రవేశించారు.

అయితే, ఈఎన్నికల్లో జిల్లాలోకాంగ్రెస్ ఎకద్యాక్రాదినత్యానికి గండిపడుకుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నియోజకవర్గాలవారీ పరిస్థితి

నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గం సాంప్రదాయకంగా కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన కేంద్రం. 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సి. విఠల్‌రెడ్డి గెలుపొందారు. అయితే 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి జగన్నాథరావు 611 ఓట్లమెజారిటీతో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ సి. విఠల్‌రెడ్డిపై 21160 ఓట్లు సాధించారు.

ఈ నర్సాయం కాంగ్రెస్ అభ్యర్థిగా తిరిగి శ్రీ సి. జగన్నాథరావు కమ్యూనిస్టు అభ్యర్థిగా తిరిగి శ్రీ సి. విఠల్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. అయితే నర్సాపూర్ సమితి అధ్యక్షుడు శ్రీ పుష్పోత్తంరెడ్డి ఎత్తుగడ ప్రోత్సాహంతో శ్రీ ఆర్. మల్లారెడ్డి అనే కాంగ్రెస్‌వాది ఇండిపెండెంట్‌గా రంగంలో నిలిచారు.

1967లో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ కె. శివశంకర్ ఇప్పుడు శ్రీ విఠల్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి. జగన్నాథరావు గతంలో ఎన్నికైన తర్వాత ప్రజలకు మొహం చూపెటిన పాపానపోలేదని ఎక్కడా అసంతృప్తి వుంది ఇండిపెండెంట్ కాంగ్రెస్ వాది మల్లారెడ్డికి కూడా నియోజకవర్గంలోని కాంగ్రెస్ వారిలో మంచి పట్టుకు ఇడివుంది.

సిద్దిపేట

సిద్దిపేట నుండి మాజీ తెలంగాణా ప్రజాసమితి సంస్థానిక అధ్యక్షుడు ప్రస్తుత రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి అయిన శ్రీ మదన్ మోహన్ కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు 1957 లో ఇక్కడి నుండి గెలుపొందిన శ్రీ వి.వి. రాజు రాజ్యసభకు ఎన్నిక అయిన తరువాత జరిగిన ఉప ఎన్నికలో శ్రీ మదన్ మోహన్ శాసనసభకు ఎన్నికైనారు.

ప్రస్తుతం సంపూర్ణ టి. పి. ఎస్ అభ్యర్థి శ్రీ గొరిళ్ళకంటి ఇరుపు ఇండిపెండెంటులు శ్రీయుతులు రాజమల్లయ్య, శ్రీ వెంకటరావు అయనపై పోటీ చేస్తున్నారు. శ్రీ రాజమల్లయ్య సిద్దిపేట మున్సిపల్ చైర్మన్. ఎన్నికయినా కమ్యూనిస్టుపార్టీతో సహకరిస్తూ వున్న వ్యక్తి అయిన అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తోంది ఎన్నికల వారి కార్యక్రమం మమ్మురంగా సాగుతోంది

శ్రీ వెంకటరావు అభ్యర్థిత్వాన్ని సిద్దిపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకట గోపాలరెడ్డి దున్నాక సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరావు, కాంగ్రెసునాయకుడు శ్రీ రాజేశ్వరరావు బలపరుస్తున్నారు.

అభ్యర్థికి డాక్టర్ మరి చెన్నారెడ్డి ఆశీర్వాదబలం కూడా వున్నట్లు తెలియవచ్చింది.

శ్రీయుతులు మదన్ మోహన్, రాజమల్లయ్య, వెంకటరావుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతోంది

దౌమ్మాట్

రాష్ట్ర హోషిను కాంగ్రెసు పోరం కార్యదర్శి శ్రీ యస్. రామచంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు అయనకు ప్రదేశ్ ఎన్నికల సంఘం టికెట్ నిరాకరించింది. అధిష్ఠానవర్గం జోక్యంవల్ల కేంద్ర ఎన్నికల సంఘం టికెట్ ఇవ్వడం సాధ్యపడినదని విదితమే

అయితే దుబ్బాక సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరావు, ఇండిపెండెంటుగా గెలిచి కాంగ్రెసులో చేరిన ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ యం. భీమిరెడ్డి ప్రోత్సాహంతో జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యుడు శ్రీ రామారావు ఇండిపెండెంట్‌గా నిలబడంతో ముఖాముఖి పోటీ జరుగుతోంది పోటీ తీవ్రంగా వున్నా శ్రీ రామచంద్రారెడ్డికి ఎక్కువ అవకాశాలున్నాయని భావించబడుతోంది.

గజ్వేలు

ప్రస్తుత శాసనసభ్యుడు మరి చెన్నారెడ్డి వర్గీయుడైన శ్రీ జి. పైదయ్య కాంగ్రెస్ అధికార అభ్యర్థిగా పోటీచేస్తున్నారు గజ్వేలి సంతాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి అయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తుండగా, కాంగ్రెస్‌లోని రంగారెడ్డి వ్యతిరేకవర్గీయులు శాసనసభ్యులు శ్రీ భీమిరెడ్డి నాయకత్వాన ఇండిపెండెంట్ అభ్యర్థి కె. అల్లం కాయిదాను బలపరుస్తున్నారు.

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 21

గుజరాత్‌లోని మొత్తం 168 నియోజకవర్గాలకుగాను 45 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

గుజరాత్‌లో కోటి 26 లక్షల 4 వేల 180 మంది ఓటర్లు వున్నారు వీరిలో మహిళా ఓటర్లు 61 లక్షల 70 వేల 698 మంది వున్నారు.

ప్రధానపోటీ వీరి మధ్యనే వుంటుంది.

ఎస్. టి. పి. ఎస్. అభ్యర్థి శ్రీ డి.ఎస్. మూర్తికూడా రంగంలో వున్నారు.

పంగా రెడ్డి

పంగారెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి కాంగ్రెస్ అధికార అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఈయన మాజీ టి.పి.ఎస్.లో చేరినా రెడ్డివ్యతిరేకవర్గీయుడు. 1967 ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి మరో కాంగ్రెస్ ఇండిపెండెంట్ శ్రీ నరసింహారెడ్డి చేతిలో ఓడిపోయారు. అయితే ఈ వర్గీయులు ఈ రెండు వర్గాలూ రాజీపడ్డాయని తెలుస్తున్నది

ఈయనకు ప్రధాన ప్రత్యర్థి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. నారాయణరెడ్డి పేద, మధ్యతరగతి రైతులతో ఇక్కడ కమ్యూనిస్టుపార్టికి గట్టి పునాదిపడివుంది ఇటీవల కాలంలో భూపోరాటం అనేకదళిత వ్యతిరేకోద్యమం లేదా తరలింపోరాటంవల్ల కమ్యూనిస్టుపార్టి బలం మరికొంత పెరిగింది ప్రధానమైన పోటీ వీరియునూ మధ్యనే జరుగుతోంది

జనతా పక్ష అభ్యర్థి కూడా పోటీ చేస్తున్నారు ఇది కాంగ్రెస్‌కు కొంత అనుకూల పరిస్థితిని కల్పించింది

ఆందోలు

మంత్రి శ్రీ పి రాజనరసింహ అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఎస్. టి. పి. ఎస్ అభ్యర్థి శ్రీ అంబదాస్ రావు. ఇండిపెండెంట్ శ్రీ లక్ష్మణ్‌కుమార్ అయనపై పోటీ చేస్తున్నారు

జహీరాబాద్

మరి చెన్నారెడ్డి అభ్యర్థి శ్రీ బాగారెడ్డి కాంగ్రెస్ అధికార అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన గత 16 సంవత్సరాలుగా శాసన సభ్యుడుగా వున్నారు. ఈ ఎన్నికలలో ముఖ్యమైన ప్రత్యర్థులవున్న శ్రీ నారాయణరెడ్డి (ఇండి) స్వతంత్రగిరి నలాల ఎదుర్కొంటున్నారు.

శ్రీ నారాయణరెడ్డి అభ్యర్థిత్వాన్ని అఖిలభారత చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నరసింహారెడ్డి, జహీరాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి బలపరుస్తున్నారు

నారాయణఖేడ్

ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ శివరావ్ పేర్కొంటే కాంగ్రెస్ అభ్యర్థి మారి చెన్నారెడ్డి వర్గీయుడు నారాయణఖేడ్ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి ఇండిపెండెంట్‌గా ముఖాముఖీ పోటీకి దిగడంతో అధికార అభ్యర్థి తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసి వచ్చింది

మెదక్

క్రిస్టియన్ కోటా కింద శ్రీ దేవేందర్ కు కాంగ్రెస్ టికెట్ లభించింది మైనారిటీస్ అండ్ లేబర్ పార్టీ అభ్యర్థి ఎస్ టి. ఎస్, అభ్యర్థితోపాటు, మరో ఇండిపెండెంట్ కూడా పోటీ చేస్తున్నారు

అయితే ఈ నియోజకవర్గంలో ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ యల్లమగారి నర్సింగరావు శ్రీ లక్ష్మారెడ్డి ఎదుర్కొనబడిగల వ్యక్తి. కాని ఎటువంటి సమీకరణలు లేకుండా దాని పై పలికిన ఆధారపడి వుంది,

రామాయంపేట

శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డిగారి రత్నమ్మ కాంగ్రెసు అభ్యర్థి. ఆమె అనుకూల ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు. అయితే వారిలో బలమైన అభ్యర్థి శ్రీ కొండారెడ్డి (ఇండి) రిటయనసమితి అధ్యక్షుడు. ఈయన అభ్యర్థిత్వాన్ని స్థానిక పలువురిచే గల గ్రూపులు బలపరుస్తున్నాయి

తెలిచ్చేరి ఘటనల నష్టాలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 22

గత డిసెంబరులో జరిగిన తెలిచ్చేరి ఘటనల సందర్భంగా రు. 19 లక్షల మేరకు నష్టం జరిగింది.

కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యీ విషయాన్ని వెల్లడించారు.

ఘటనలకు బాధ్యులైన వారి నెవ్వరినీ వదలటం జరగలేదు. 0023 కేసులను రికిష్టరు చేయటం జరిగిందని ఆయన తెలిపారు

పూజలు జరిగే ప్రాంతాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం రు. 10 లక్షల మంజూరు చేసిందన్నారు 111 కుటుంబాలకు ఉచితంగా రేషన్ మంజూరు చేసింది.

పంజాబ్ ఉప ఎన్నిక

జలంధర్, ఫిబ్రవరి 21

అమృతసర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉపఎన్నికలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని, కమ్యూనిస్టు పార్టి బలపరుస్తుందని పంజాబ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ మల్‌హోత్రా నేడిక్కడ చెప్పారు.

గురుదాస్‌పూర్ జిల్లాలోని దినగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జైముని కూడా కమ్యూనిస్టుపార్టి బలపరుస్తుందని ఆయన చెప్పారు.

ఎన్నికలు న్యాయ సమ్మతంగా స్వేచ్ఛగా జరిగేందుకు

సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ స్వేచ్ఛగా, శాంతియుతంగా న్యాయ సమ్మతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి.

ఓటర్లను భయపెట్టడం, మారు పేరుతో ఓటు వేయడం వంటి సందర్భాల్లో కఠినంగా వ్యవహరిస్తారు.

మీ ఓటు హక్కును నిర్భయంగా, అరమరికలు లేకుండా ఉపయోగించండి. మీ ఓటు రహస్యంగా ఉంటుంది.

దౌర్జన్యం గురించి భయపడకండి. ధైర్యంతో దౌర్జన్యాన్ని ప్రతిఘటించండి. మీ ఓటు వేసేందుకు ఏ విధమైన లంచమూ, ఇతర ఆకర్షణకు లోబడవద్దు

మీ పోలింగ్ కేంద్రం మీ నివాసానికి దగ్గరలోనే ఉంది. అభ్యర్థి, వారితాలూకు మనుష్యులూ సమకూర్చేవాహనాలు ఉపయోగించకండి.

వయోజన పౌరులుగా ఓటు వేయడం మీ పవిత్ర కర్తవ్యమని గుర్తుంచుకోండి.

సేన్-వర్మ,
ఎన్నికల ప్రధానాధికారి.

davp 71/558

అవును-
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్లునొప్పులనీ
వెంటనే పోగొడ్తాయి
శాలోఫెన్‌లోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే!
శాలోఫెన్ ఉన్నపోట బాధ ఉండదు
ఇది అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఉత్పత్తి అని గుర్తు ఉంచుకోండి
FDSAS1664TE

థైమెట్ 10-జి మీ వరి ధాన్యము పంటలకు
ఎడతెగక చాలా కాలము శక్తివంతముగా 3-విధముల రక్షణ నిచ్చును
అంతర్గామిని, తాకిడి మరియు పొగల అద్భుతమైన కలయికతో చర్య జరిపే థైమెట్ 10-జి, ఎదుర్కొనుటకు అసాధ్యమైన క్రిమి చీడల నుండి, అని పట్టకముందే అంతర్నిర్మితమైన రక్షణ నిచ్చును
ఇంతేగాక, థైమెట్ 10-జి పూర్తిగా పండిన పంటమీద మిగిలి వుండదు అదనముగా అరికట్టే శక్తి కలిగి వాతావరణపు ప్రమాదములకు నిశ్చలముగా వుంటుంది కాబట్టి, ఒకసారి థైమెట్ 10-జి వేస్తే, నాటుకలో నున్న క్రిమి సంహారక దుంపుల స్ప్రేలు అనేకసార్లు చేయుట కంటే ఎంతో శక్తివంతముగా వుంటుంది అందువలన, లాభములను కోరు వ్యవసాయదారులకు అధిక పంటలు, అధిక లాభములు, భద్రత మరియు పంటకు సమర్థతగల రక్షణ నిశ్చయముగా లభించును
ఎగ్రికల్చరల్ విభాగము
సయనమిడ్ ఇండియా లిమిటెడ్
పోస్టు బాక్సు నెం 9109, బొంబాయి-25
CYANAMID
ప్రపంచమంతా వ్యవసాయ రంగానికి సేవ చేస్తుంది

SISTA S CIL-385 TL
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
ఇన్‌ఫర్ ఏజన్సీస్, 3-5-822 హైదర్‌గుడ, హైదరాబాద్—1;
రామమోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్సు నెం. 384, ఏలూరురోడ, విజయవాడ-2.

సవరణ

20.2.72 విశాలాంధ్ర IV వ పేజీలో ప్రకటించబడిన పెండు నోటీసులో :

1 వ అయిటములో పాలిష్‌బియ్యంకు బదులు పాలిష్ బియ్యం తవుడు అని

2 వ అయిటములో లౌడుకు బదులు వరిగడ్డి అని చదువుకొన గోర్తాం.

పౌల్ట్రీ ఆఫీసర్,

రీజనల్ పౌల్ట్రీ డిమాన్‌స్ట్రేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్, లాం, గుంటూరు-2



రాత్రిపూట పనిచేసే తపాలాఫీసుల్లో అదనపు సదుపాయాలు

రిజిష్టర్డు బంగీలు, వి.పి. బంగీలు, టి.యమ్.ఒ.లు రాత్రిపూట పనిచేసే తపాలాఫీసుల్లో ఇప్పుడు బుక్‌చేయవచ్చు. తపాల సెలవు దినాలతోపాటు అన్ని దినాలలోను ఉదయం 8 గంటలనుంచి రాత్రి 8 గంటల 30 నిమిషాలదాకా ఈ తపాలాఫీసుల్లో పోస్టల్ ఆర్డర్లు, కార్డులు, కవర్లు, తపాల బిళ్ళలు మొదలగునవి అమ్ముతారు.

సాయంత్రం 4 గం॥ 30 నిముషాల నుంచి రాత్రి 8 గం॥ 30 నిం॥ వరకు రిజిష్టరుచేసే ప్రతి ఉత్తరము, బంగీమీద 10 పైసలవంతున లేటుఫీ విధిస్తారు.

దేశంలో ఇప్పుడు నూట ఇరవై ఆరు తపాలాఫీసులు రాత్రిపూట పనిచేస్తున్నాయి.

తంతి – తపాలా శాఖ davp 71/539



ఇంటింటా ప్రచారం

ఆదోని, ఫిబ్రవరి 21

కర్నూలుజిల్లా ఆదోని నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీరామచంద్రారెడ్డి ఇంటి ఇంటి తిరిగి ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థితో పాటు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఆదోని పట్టణంలోని 7 వార్డులలో ఇంటింటి ప్రచారం పూర్తయింది. 7 వార్డులలో బహిరంగ సభలు జరిగాయి. వీధిమలుపులలో సభలు జరుగుతున్నాయి. గ్రూపు సమావేశాలు జరుగుతున్నాయి. కేంద్ర ఎన్నికల కార్యాలయంతోపాటు మూడు వార్డులలో కార్యాలయాలు ఎర్పాటు చేస్తున్నాయి. పట్టణంలో 150 పైకి కళ్ళతో ప్రదర్శనలు జరిపారు.

పెద్ద గ్రామాలైన హల్వి, హచినం, మదిరె, కేళ్మాంలలో ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యాలయాలకు సీనియర్ నాయకులు బాధ్యత వహించి కార్యక్రమాన్ని నడుపుతున్నారు.

కయరం ఇషి గనేకల్, కత్తికి, కాపల్, దావురం, కొంతకుడులూరు, బదినెహాల్ గ్రామాలలో గ్రూపు సమావేశాలు జరిగాయి. కమ్యూనిస్టు అభ్యర్థికి అనుకూలమైన వాతావరణం ఏర్పడింది.

కేంద్ర ఎన్నికల కార్యాలయం నందలాపి కార్యకర్తలతో కిటకిటగా ఉన్నది. పారిశ్రామిక కార్మికులు, మహిళాకార్యకర్తలు, కార్మికులు విడివిడిగా దళాలుగా ఏర్పడి ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు.

జిలాపార్టీ కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి కేంద్రాన్ని నడిపిస్తూ, మేధావులు, వుపాధ్యాయులు, డాక్టర్లు, లాయర్లు, ఎన్.జి.వోల సమావేశాలలో పాల్గొంటున్నారు. ఈ సమావేశాలలో కాంగ్రెసు వర్గస్వభావాన్ని ఆయన బహిర్గతం చేస్తున్నారు. కాంగ్రెసు బూటకపు వాగ్దానాలను ఆయన వివరించారు.

ఐ.యన్.టి.యు.సి. పేరుతో మేనేజిమెంటు ఏజంటుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సత్యనారాయణరావు ఎలా వ్యవహరిస్తున్నదీ శ్రీ స్వామిరెడ్డి వివరించారు. ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ శంకరరావుకు ప్రస్తుత కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ తిమ్మయ్యశెట్టి మద్దతు నిస్తున్నారు.



ఆదోని నియోజక వర్గంలో తీవ్రమైన ముక్కోణపు పోటీ

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డికి కార్మిక వర్గం అండదండలు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

ఆదోని, ఫిబ్రవరి.22

కర్నూలుజిల్లా ఆదోని నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ జరుగుతున్నది. కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ యన్. రామచంద్రారెడ్డి, కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ హాల్విసత్యనారాయణరావు, తిరుగుబాటు కాంగ్రెసువాదులకు చెందిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ శంకరరావు పోటీచేస్తున్నారు.

ఆదోని రాయలసీమలో పెద్ద పారిశ్రామిక ఎస్టేటు. ఈ ఎస్టేటులో 10 వేలమంది కార్మికులు ఓటర్లుగా వుంటారు. మొత్తం నియోజకవర్గంలో 82 వేలకుపైగా ఓటర్లవుంటే ఒక్క ఎస్టేటులోనే 48వేలకుపైగా ఓటర్లువున్నారు. కాగా గ్రామీణ ప్రాంతంలో 34 వేల మంది మాత్రమే ఓటర్లు వున్నారు.

కార్మికవర్గాన్ని దోచుకోవడం ద్వారానూ, దారి ఎత్తున జరిగే వ్యాపారంలో అడ్డలకు అక్షదా సంపాదించిన శ్రీ తిమ్మయ్యశెట్టి యీ నియోజకవర్గంలో కాంగ్రెసువాదిగా బలమైనవి అయ్యేవారు. ప్రస్తుతం శ్రీ తిమ్మయ్యశెట్టి కాంగ్రెసు కాసన పక్షంగా వున్నారు.

ఈ ఎన్నికలలో శ్రీ తిమ్మయ్యశెట్టికి కాంగ్రెసు టికెట్టు యివ్వలేదు. శ్రీతిమ్మయ్యశెట్టి మాజీ మంత్రి విజయ భాస్కరరెడ్డి గ్రూపునకు చెందిన వారు.

ఐ.యన్.టి.యు.సి. కి కాంగ్రెసు తోడాయించిన పీఠాలలో భాగంగా శ్రీ హాల్విసత్యనారాయణరావుకు కాంగ్రెసు టికెట్టు లభించింది.

రాయలసీమ కాటన్ మిల్లులో కొంతమంది కార్మికులకే పరిమితమైవున్న ఐ.ఎన్.టి.యు.సి యూనియన్‌కు శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షులు.

తమ కెవ్వరైతే కాంగ్రెసు టికెట్టు లభించలేదో శ్రీ తిమ్మయ్యశెట్టి ఇండిపెండెంటు అభ్యర్థిగా మున్సిపల్ వైస్-ఛైర్మన్ శ్రీ శంకరరావును రంగంలోనికి దింపారు.

శ్రీ తిమ్మయ్యశెట్టి అనదిగా కమ్యూనిస్టు వ్యతిరేకి. ఒక విధంగా రాజకీయాలలో అవకాశవాది కూడా. విజయభాస్కరరెడ్డికి మంత్రి పదవి పూడిపోగానే శ్రీ టి. పి. సుబ్బారెడ్డి ఉప ముఖ్యమంత్రి కాగానే శ్రీ టి. పి. సుబ్బారెడ్డి వెంబడి తిరిగారు. అయినా ఫలితం దక్కలేదు. మున్సిపల్ వ్యవహారాల్లో శ్రీ తిమ్మయ్యశెట్టి వర్గం అధికారంలో వుంది కాబట్టి వీరు నాగిం చేస్తే ప్రజలు తప్పకుండా కమ్యూనిస్టుపార్టీ అడుగడుగునా ఎదర్కొంటుంది. కాంగ్రెసు అభ్యర్థి ఎలాగూ గెల్వడం అంత సులభంకాదు కాబట్టి కమ్యూనిస్టు అభ్యర్థికి విజయం చేకూరడం యిష్టంలేక ఆ గ్రూపు కాస్తా తమ వర్గానికి కలిగించాలని మూడవ అభ్యర్థిని రంగంలో దింపినట్లు ఆదోని పట్టణంలో విస్తృతంగా ప్రచారంలో వుంది.

కమ్యూనిస్టు అభ్యర్థికున్న ప్రత్యేకావకాశాలు

ఆదోని స్థిరమైన అండ్ పీఠంగమిలిన కార్మికయూనియన్ పూర్తిగా కమ్యూనిస్టుపార్టి అదీనంలో వుంది. యీ యూనియన్‌కు కమ్యూనిస్టు అభ్యర్థి రామచంద్రారెడ్డి అధ్యక్షులు. ఎ.టి.ఆర్, అయిల్‌మిలు కార్మిక యూనియన్‌కు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షులు.

ఈ రెండు మిల్లులలో పని చేసే కార్మికులు ఒకరోజు వేతనం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డికి ఎన్నికలనిధి రాళ్ళంగా యిచ్చారు. ఈ మొత్తం రు. 10 వేలు అయింది.

ఇంకా. కృష్ణా అయిలమిల్లు కింద పూండి అయిలమిల్లు. కడపటి దూదిమిల్లు, జట్కా, మోటారు, మున్సిపల్ కార్మిక సంఘాలకు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షులు. ఒక విధంగా యీ పట్టణంలోని కార్మిక వర్గానికి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డి తిరుగులేని నాయకులు.

ఒక్క రాయలసీమ కాటన్ మిల్లులో మాత్రమే ఐ.యన్.టి.యు.సి మరియు ఉగ్రవాదుల ఆధ్వర్యంలో యూనియన్లు వున్నాయి. పై ఏ మిల్లులోనూ, ఏ కార్మికులలోనూ ఐ.యన్.టి.యు.సి నామమాత్రంగాకూడా లేదు.

రాయలసీమ కాటన్ మిల్లులో కూడా ఇటీవల ఒక సందర్భంలో ఐ.యన్.టి.యు.సి యాజమాన్యానికి అనుకూలంగా అగ్రిమెంటుకు లియారైతే కమ్యూనిస్టుపార్టీ బాంబరో కార్మికులను సంఘటితపర్చింది.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ వ్యవహారాల్లో నలభైమంది ఇండిపెండెంటు శ్రీ తిమ్మయ్యశెట్టివర్గం - పేద ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూంటే శ్రీ రామచంద్రారెడ్డి ఎదర్కొనడం - పట్టణ ప్రజలకు బాగా తెలిసిన విషయమే.

సంఘటిత కార్మికవర్గం తర్వాత, చేనేత వారు యీ పట్టణంలో పెద్ద వర్గంగా వుంటారు. ఆ తర్వాత ముస్లింలు వుంటారు. పేద ప్రజల కష్టసుఖాలలో, చేనేత కార్మికుల ఓట్లు కమ్యూనిస్టు అభ్యర్థికి ఎక్కువగా పోలయినవి - పులితత్వంతోనున్నా ఓటు సంపాదించుకోవాలని. శ్రీ తిమ్మయ్యశెట్టి చేనేతకుచెందిన వ్యక్తిని ఇండిపెండెంటుగా రంగంలోకి దింపాడు.

చేనేత వారిలో మాదడుపీడ్రు. ఆ పైన డబ్బున్న వారని మాత్రమే శ్రీ తిమ్మయ్యశెట్టి పూడిగటుకో గడుగుతున్నాడు. కాని సాధారణ కార్మికులు ఇండిపెండెంటు అభ్యర్థికి సమముఖంగా లేరు. పరో ముఖ్యమైన అంశమేమంటే ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ శంకరరావు జనసంఘానికి అనుకూలంగా వుంటాడనేది అభిప్రాయం ముస్లింలలో బలంగా వుంది. అవకలవేపు కాంగ్రెసు అభ్యర్థి బ్రాహ్మణ తత్వం తనకలన్నులవద్ద తీసుకు రాకడంతో ఆయనలో కాంగ్రెసు అభ్యర్థి యెడల వ్యతిరేకత పెరుగుతూవుంది.

పైగా కమ్యూనిస్టు అభ్యర్థికి ముస్లిములకు సత్సంబంధాలున్నాయి. 1965 లో పాకిస్తాన్ మనపై దాడి చేసిన సందర్భంలో కొంతమంది కర్తోషులైన ముస్లిములను ప్రభుత్వం అరెస్టు చేసింది. వెంటనే కమ్యూనిస్టుపార్టీ రంగంలోని వచ్చి వారిని అరెస్టు చేసినందున మన పై సమస్యలు పెరుగుతాయని. కర్తోషులను వదలి పెట్టాలని ఆందోళన ప్రారంభించింది. దాంతో ప్రభుత్వం అరెస్టు చేసిన వారిని విడిచి పెట్టింది. ఈ పరిణామం యింకా ముస్లిములు గుర్తు చేసుకుంటూ వున్నారు.

కాగా ఐ.యన్.టి.యు.సి వ్యక్తికి కాంగ్రెసు టికెట్టు రావడంతో కార్మికవర్గంలో పెద్ద వ్యతిరేకత ప్రబలింది. ప్రతి క్షణమూ యజమానులకు పూడిగంచేసే ఐ.యన్.టి.యు.సి వారిని ఓడించాలనే దీక్ష కార్మిక వర్గంలో పెరిగింది.

ఈ రోజు కమ్యూనిస్టు అభ్యర్థి ప్రచారం మొత్తం కార్మికవర్గమే తరలిస్తూంది. చేస్తూంది. దర్జాదర్జాగా పెర్పడి పట్టణంలో ఇంటింటికి ప్రచారం పూర్తిచేశారు. ఇప్పుడు గ్రామాలు తిరుగుతూ వున్నారు. కార్మికవర్గంలో ముస్లిములు, చెంచేతవారు, హరిజనులు వున్నారు. కాబట్టి యీ వర్గాలన్నింటివి కమ్యూనిస్టు అభ్యర్థికి అనుకూలంగా కూడగట్టడంలో కార్మికవర్గం ప్రముఖ పాత్ర వహిస్తూంది. కాగా ప్రభుత్వోద్యోగులు, టీచర్లు, కమ్యూనిస్టు అభ్యర్థికి అనుకూలంగా ఓటు చేస్తానంటూనే ఎందేహం అక్కరలేదు. మొన్న వారిసమ్మెపోరాటంలో శ్రీ రామచంద్రారెడ్డి అగ్రభాగాన వుండినారు. ఇక పట్టణంలోని ఇతర మేధావులు శ్రీ రామచంద్రారెడ్డినే అభిమానిస్తారు. శ్రీ రామచంద్రారెడ్డి పట్టణంలో పేరు పొందిన లాయరు.

కాంగ్రెస్ అభ్యర్థిబలహీనతలు

ఓట్లు పెంచుకోవడంలో కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణరావుకు వున్నంత పనితనం మరొకరికి వుండదనేది. యీ పట్టణంలో నానుడిగా వుంటుంది. ఇంతవరకు కాంగ్రెసు పేరు చెప్పుకొని "క్యాపు" చేసుకుంటుందని శ్రీ తిమ్మయ్యశెట్టి ఇండిపెండెంటుగా రంగంలోకి దింపడంలో మిగిలిందల్లా "ఇందిరాగాంధీ పేరు" మాత్రమే. గతంలో ఎప్పుడో శాసనపక్షంగా వుండిన శ్రీ బుస్సా అనే వ్యక్తి పెంబడి, తిరుగుతున్నాడు.

ఇందిరాగాంధీ పేరు, డబ్బు ఇచ్చి ఓట్లు కొనడం మాత్రమే యిప్పుడు కాంగ్రెసు అభ్యర్థి అధారపడుతున్న అంశాలు.

ఇండిపెండెంటు అభ్యర్థి

చేనేతకు చెందిన వ్యక్తి అయిన చేనేత కార్మికులు, శ్రీ శంకరరావు యొక్క అంత సుముఖభావం కన్పించడంలేదు.

ఇకపోతే ముస్లిం ఓట్లు ఏలాగూ రావు అయితే శంకరరావును పోటీ పెట్టించిన శ్రీ తిమ్మయ్యశెట్టి పట్టణంలోని ఆర్థిక జీవనడులన్నీ తన చేతిలో వుంచుకొన్న వ్యక్తి కాబట్టి- అవిరించి-బెదిరించి ఓట్లు వేయించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాడు.

శ్రీ తిమ్మయ్యశెట్టి సోదరుని కొడుకు శ్రీ వసంతగుప్త ఆదోని సమితికి అధ్యక్షులు. ఈ కుటుంబం వడ్డీ వ్యాపారంతో లక్షలకు లక్షలు సంపాదించింది. బీడీఆకులు ఉత్పత్తి చేయుటకు ఒక వనస్పతి ఫ్యాక్టరీ వుంది. ఇవన్నీ ఉపయోగించుకున్నాడు. దీనికి తోడు కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగానని చెప్తున్నారనే కారణంతో రాష్ట్రకాంగ్రెసు శ్రీతిమ్మయ్యశెట్టిపోతాడ నోటీసుయిచ్చింది దానికి మరింతగా కాంగ్రెసు అభ్యర్థికివ్యతిరేకంగా పనిచేస్తూ తమ ఇండిపెండెంటు అభ్యర్థిని గెలిపించుకోవాలని చూస్తున్నారు.

నిన్నటి వరకు కాంగ్రెసు - ఈ రోజు ఇండిపెండెంటుగా రోజుకొకఅవతారంమార్చే పెద్దమనుష్యులను చూస్తున్న గ్రామాలలోని ఓటర్లుకూడా కమ్యూనిస్టుఅభ్యర్థినాపట్ల ఎంతో ప్రేమాభిమానాలు చూపుతున్నారు. మాత్రం సంబంధాలులేని గ్రామాలలో కూడా కమ్యూనిస్టు అభ్యర్థిగాని ప్రచారకులుగాని వెళ్ళితే ఎంతో ఆదరణతో ఆతిథ్యం యిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులమధ్య పోటీ తీవ్రంగావుంది.

ఎన్నికల ప్రణాళిక అమలు చేయకపోతే తిరుగుబాటు

కలకత్తా, ఫిబ్రవరి 21

ఎన్నికల అనంతరం 2 నెలల లోపు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాలను అమలు పరచకపోతే యూత్ కాంగ్రెసు తిరుగుబాటు చేస్తుందని యూత్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షి చెప్పారు.

రాష్ట్రంలో బడ్జెటు తీరు మచూసిన అనంతరం కాంగ్రెసు ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకుంటామని ఆయన చెప్పారు.

రాష్ట్రం బడ్జెట్లు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలను ప్రతిబింబించకపోతే గత సంవత్సరం పశ్చిమ బెంగాల్‌లో చేసినట్లు తిరుగుబాటు చేస్తామని ఆయనన్నారు.

యూత్ కాంగ్రెస్ తిరుగుబాటు వలితంగానే గత సంవత్సరం పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ నాయకత్వాన వున్న మిశ్రమ మంత్రివర్గం రాజీనామా చేసిందన్నారు.

రాజస్థాన్‌లో బహుముఖ పోటీలు పెరుగుదల

జైపూర్, ఫిబ్రవరి 21

1967 కంటే రాజస్థాన్‌లో ఈసారి బహుముఖ పోటీలు ఎక్కువగా జరుగుతున్నాయి.

రాష్ట్రంలో 17 నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ, 33 నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ, 47 నియోజకవర్గాలలో చతుర్ముఖ పోటీ, 34 నియోజకవర్గాలలో 5 గురు అభ్యర్థులు, 21 సీట్లలో 6 గురేసి అభ్యర్థులు 15 సీట్లలో 7 గురేసి అభ్యర్థులు, 7 నియోజక వర్గాలలో 8 మంది అభ్యర్థుల చొప్పున, 1 నియోజకవర్గాలలో 9 మంది అభ్యర్థులు, 3 నియోజకవర్గాలలో 10 మంది అభ్యర్థులు, 12 మంది, 13 మంది, 14 మంది అభ్యర్థులు పోటీ చేసే నియోజకవర్గాలు ఒక్కొక్కటి వున్నవి.

మృత సైనిక కుటుంబాలకు సాకర్యాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

భారత్-పాక్ యుద్ధంలో మృతి చెందిన సైనిక కుటుంబాలకు, అంగవికలురైన సైనికులకు పెన్షన్లు, యితర రాయితీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఒక నూతన పథకాన్ని రూపొందిస్తూంది.

ఇటీవల యుద్ధంలో మృతిచెందిన మూడు వేలమంది ఆఫీసర్ల, సైనికుల కుటుంబాలకు యీ నూతన పథకం వలన యితోధిక సౌకర్యాలు లభిస్తాయి

నూతన పథకం వలితంగా కేంద్రానికి ప్రతి సంవత్సరం మూడు కోట్ల రూపాయలు వ్యయం కాగలవు

మంత్రి నిబంధనలపై సుప్రీం కోరుకు రాష్ట్ర ప్రభుత్వ అప్పీలు

సుప్రీంకోర్టు అనుమతి

హైదరాబాద్ ఫిబ్రవరి 21

మంత్రి నిబంధనలను కొట్టివేస్తూ రాష్ట్ర హైకోర్టు యిచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోడానికి హైకోర్టు డివిజన్ బెంచి నేడు అనుమతించింది

హైకోర్టు తీర్పును అమలు పరచకుండా నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను న్యాయమూర్తులతో నిరాకరించారు.

సంత్‌అకాలీ, జనసంఘాలతో మార్క్సిస్టుపార్టీ పొత్తు

కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ భాన్‌సింగ్ వెల్లడి

మాన్సా, ఫిబ్రవరి 20

పంజాబ్‌లో సంత్ అకాలీదళ్, జనసంఘ్ పార్టీలు రహస్యంగా ఎన్నికల ఒప్పందానికి కుదుర్చుకున్నాయని కమ్యూనిస్టుపార్లమెంట్ సభ్యుడు శ్రీ భాన్‌సింగ్‌భౌరా నిన్న యిక్కడ వెల్లడించారు.

నిన్న యిక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగించారు.

అనిపిస్తైన యీ కూటమిలో మార్క్సిస్టుపార్టీ కూడా చేరిందని ఆయన తెలిపాడు.

అకాలీ మంత్రివర్గం అసమర్థతకు మారుపేరులా వ్యవహరించిందని ఆయన విమర్శించారు. మతం పేరుతో ఓటర్లవద్దకు వచ్చేందుకు అకాలీలకు ఎలాంటి "హక్కు" లేదని ఆయన అన్నారు.

నవా జమానా సంపాదకులు, కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు శ్రీ జగజిత్‌సింగ్ ఆనంద్ ప్రసంగిస్తూ, భారత్ పాక్ యుద్ధంలో సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలు భారత్‌కు యిచ్చిన తోడ్పాటును ఆయన ప్రశంసించారు.

విశాలాంధ్ర నిర్ణాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ వేములపల్లి శ్రీకృష్ణ ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ విజయవాడ-4. R. No. 1138/57